యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST. ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 8 సంచిక : 8 ఎడిటర్ : వై.కనకరాజు 2013 డిసెంబర్ 1-15 పేజీలు : 8 ₹ 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




గర్వం పోయేది జ్ఞానంతోటే
- కందాడై రామానుజా చార్యులు,
ప్రముఖ హైందవ పండితులు



చనిపోయిన వ్యక్తి తనకు చేయబడుతున్నవి ఎలా ఎరుగలేడో అలాగే ఆధ్యాత్మికంగా చనిపోయినవారు తమ అవిధేయత, పాపములను గుర్తించలేరు.
-డా. దేవసహాయం దండల, స్పందన, విజయవాడ



శత్రువుని కొట్టాలంటే చెయ్యే ఎత్తనక్కర్లేదు. వాడికి అందనంత ఎత్తు ఎదిగితే చాలు.
- మంచు మనోజ్




### ★ యెహోవా మన శాసనకర్త

ప్రియమైన దేవునివారలారా ! సర్వసృష్టికి అధిపతి దేవుడని నమ్ముటకు ఆస్తికులకు (దేవుని నమ్మినవారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే సర్వలోకాలను పాలించువాడని , ఆయన చిత్తమును సృష్టినందున్నవన్నియు నెరవేర్చు చున్నవని సృష్టిని గూర్చి ఆలోచిస్తే తెలుస్తుంది. చరాచర సృష్టిఅంతయు ఒక క్రమబద్ధంగా చలించుట ఆలోచించు వారికి బహు ఆశ్చర్యకరమైన సంగతి. వాటిని అంత క్రమంగా నడుపే దేవుని శాసనాలెంత ఆశ్చర్యకరమైనవో, ఆయన ఎంతటి ఆశ్చర్యకరుడో సామాన్యుల ఊహకు అందని విషయం. సూర్య, చంద్ర, నక్షత్ర, గ్రహాలలో కొన్ని భూమికంటే అనేక రెట్లు పెద్దవి. అంతటి ఘనమైన వాటిని ఒక క్రమప్రకారం త్రిప్పు దేవుని కట్టడ (శాసనం ) మరెంతటి గొప్పదో గదా ! దేవుని గురించి ఆలోచించు నపుడు పై విషయాలను గురించి అందరూ జీవితంలో ఒకసారైనా ఆలోచించాలి. అలా ఆలోచించువారు మాత్రమే దేవుని యొక్క సర్వోన్నతత్త్వం, ఆయన శాసనాలు గ్రహించగలరు. మాములుగా అవసరాలు తీర్చుకొనుటకు దేవుని తలంచువారు ఆయనను అర్థం చేసుకొనుట బహు కష్టం. కాబట్టి దేవుని గూర్చియు ఆయన శాసనాలను గూర్చియు ఆలోచించువారు ఆయన మహిమాన్విత శక్తిని ఎరుగుటకు బైబిలును ధ్యానించుట కంటే సులువైన మార్గం మరొకటి లేదని అది దేవుని గ్రంథమని క్రైస్తవుల అభిప్రాయం. శాసనకరమైన దేవుని తత్వం తెలుసు కొనుటకు బైబిలునందున్న అనేక వచనాలను ధ్యానించాలి. మనం దేవున్ని ఎరుగుతూ ఆయన శాసనాలను గ్రహిస్తూ ముందుకు సాగుదాం.

ముందుగా మానవ నివాస యోగ్యమైన భూగోళమును గూర్చి దేవుని గ్రంథములో వున్నది చదవండి.

**★ భూమిని ఆయన నరులకిచ్చి యున్నాడు.**

పై దేవుని వాక్యం చదువు వారికి సామాన్యంగానే కనిపిస్తుంది. దాన్ని ధ్యానిస్తే మనందరకు నివాసయోగ్యంగా ఆయన భూమిని ఇచ్చినట్లు అర్థమౌతుంది. నేటి శాస్త్రవేత్తలు విశ్వంలో గల అనేక గ్రహాలలో మనవంటి వారున్నారేమోనని వెతుకుతున్నారు. దానికోసం కోట్లాది రూపాయల వ్యయంతో తయారుచేయబడిన రాకెట్లను, టెలిస్కోపులను వినియోగిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగిననూ, విశ్వంలో ఇంతవరకు భూమిపై వున్నటువంటి జీవజాలాన్ని కనుగొనలేకపోయారు. అంటే ఇప్పటివరకు విశ్వంలో మనవంటి జీవజాలాలు లేనట్లుగానే పరోక్షంగా అంగీకరించవలసి వస్తుంది. గ్రహాలను పరీక్షించు అవకాశం మనుష్యులకు లేకపోతే గ్రహాలలో మనుష్యులు

2లో..

## పాఠకులకో విన్నపం!

'క్రైస్తవనాడు'లో నేను మరియు నా కుటుంబీకుల ద్వారా వ్రాయబడుచున్న బైబిలుకు సంబంధించిన వివరణలు ఎందరికో కనువిప్పు కల్గిస్తున్నాయని మాకెందరో తెలుపుతున్నారు. కొందరు వాటిని జీర్ణించుకోలేకపోతున్నారనీ తెలుస్తోంది. జీర్ణించుకోలేని వారు 'క్రైస్తవనాడు'పై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారనీ తెలిస్తోంది. అందుక్కారణం.. వారు ఆయా విషయాలపై వాక్యావగాహనలేక తప్పుగా బోధించుటయేనన్నది ఎరగాలి. సత్యాన్ని బట్టిమనం మార్పు చెందాలేగాని సత్యాన్ని మార్చలేము.. మార్చతగదు. తప్పుడు బోధల్ని వాక్యానుసారంగా సరిచేసుకోవాలి.. తద్వారా దేవునికిష్టులవాలి.. మేలుపొందాలి. ఒకవేళ 'క్రైస్తవనాడు' వివరణలో వాక్యవ్యతిరేకాంశాలుంటే తగు వివరణతో వాక్యానుసారం వ్రాసి పంపాలని కోరుతున్నాం. వాటిని వీలునుబట్టి ప్రచురిస్తాం. అందున్న సంగతులపై కూడా స్పందిస్తాం. వ్యక్తులు గొప్పగా కన్పడి బోధిస్తున్నంత మాత్రాన వారి బోధలు గొప్పగా ఉండాల్సిన అవసరంలేదు, ఉంటాయన్న భ్రమ పాఠకులకు, టివి వీక్షకులకుకూడదు. 'క్రైస్తవనాడు' వ్రాసిన ఎన్నో విషయాలపై చర్చలు జరిగి సంచలనాలకు కారణమయ్యాయని వింటున్నాం. ఆయా విషయాలు వాటికి సంబంధించిన బోధకుల విషయాలను, వారెలా లేఖనాలను అతిక్రమించారన్నది సవివరంగా ప్రచురిస్తాం. చదవండి.. సత్యాసత్యాలేంటో మీకే స్పష్టంగా గోచరిస్తాయి. మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.

-ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు







'క్రీస్తుశకంలో' మరో నూతన సంవత్సరం 2014లోకి మనల్ని ప్రవేశింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము'.
- 'క్రైస్తవనాడు' ఫ్యామిలీ

**N** ORTH **E** AST **W** EST **S** OUTH






ఎవరేమన్నా.. ఏదేమైనా...

## 'టి' తప్పదు!

రాష్ట్రపతి తెలంగాణకు సంబంధించిన బిల్లును శాసనసభకు పంపారు. దానిపై చర్చలు జరిగేందుకు తగు సమయమూ ఇచ్చారు. ఇంకా ఆలస్యం చేయక చర్యలు జరపాలి. ఎవరికేంకావాలో స్పష్టంగా చెప్పాలి. లేకుంటే భావితరాలు తగుమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. నాయకులు విభేదాలకు పోక సామరస్యంతో మెలగాలి. విజ్ఞత చూపాలి. బిల్లులో అననుకూల విషయాలపై వివరణలతో స్పందించాలి. తెలుగు వారికి రాబోవు రోజులు మరింత వెలుగు తెచ్చేవిగా ఉండేట్లు చూడాల్సిన భాధ్యత నాయకులపై ఎంతైనా ఉంది. వారందరూ మనకు మేలేచేస్తారన్న భరోసాతోనే మేమున్నామన్న వారి శాతమే నేడు ఎక్కువగా ఉంది. ఎవరేం చేయనున్నారో చూడాల్సిందే.





మెదక్ జిల్లా
'సదాశివ్‌పేట్'
కేంద్రంగా.. తెలంగాణ
ప్రాంతీయులకు మరింత
అందుబాటులోకి రానున్న...

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

మరింత విస్తరించేట్లు
మీ మీ కుటుంబ ప్రార్థనల్లో
గుర్తుచేసుకోవాలని
పాఠకులను కోరుతున్నాం
- ఎడిటర్

**ప్రతిస్పందనుందా?!** 3
దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

వేల్పులలో నీవంటివారెవరు?
**అవునా? కాదా?** 4
దేవున్నే ఎరగలేనంత బిజీ జీవితమా?

దేవుని వాక్యపు శక్తి 5
**నూనెలు వాటి ఉపయోగాలు**

చాకిరేవు 6
**జీవితాంతం లేనోళ్ళేనా?!**


'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా' 7
**శరీరధారి దేవుడా..!?**
నాగరికతా? సౌవార్తీకరణా?

బైబిలు చదివి గ్రహించుటకు
సులువైన మార్గం...! 8

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

పేపరును తెలంగాణ ప్రాంతానికి మరింత చేరువ చేస్తున్న **ఎడిటర్** బ్రదర్ వై.కనకరాజు గార్కి మరియు కార్యవర్గానికి మా హృదయపూర్వక **శుభాబినందనలు!**
- తెలంగాణ ప్రాంత నాయకులు, కాపర్లు మరియు విశ్వాసులు.

**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★**




( మొదటిపేజీ తరువాయి )

లేరను సంగతి నమ్మటెట్లు? అందువలన దేవుడే మనుష్యులకు విశ్వాన్ని పరిశోధించు జ్ఞానం దయచేస్తున్నాడని నమ్మవచ్చును. ఎందుకంటే పరిశోధించి తెలుసుకొన్నప్పుడే కదా మనుష్యులు తన గ్రంథాన్ని నమ్ముటకు అవకాశం మరెక్కువని భవిష్యత్తు ఎరిగిన దేవుడాయన. ఇంతటి తెలివితేటలు మానవులకే ఎందుకని మానవమాలోచిస్తే మనం ఆయన స్వరూపాలం. ఆయన పోలికని బైబిలు తెలియజేస్తుంది. ఆయన స్వతంత్రుడైనట్లుగానే ఆయన పిల్లలమైన మనలను కూడా ఆయన స్వతంత్రులుగానే చేసినట్లును బైబిలు చెప్తుంది. బైబిలును బట్టి భూమిపై నరులున్నారని మరే గ్రహంలోనూ ఉండబోరని క్రైస్తవులు సంపూర్ణంగా నమ్ముటకు, నమ్మి అనేకులకు ప్రకటించుటకు ఆధారమేర్పడింది. విశ్వంలో భూమిపై మాత్రమే నివాసయోగ్యానికి తగినంత నీరున్నదని , ఆ నీటివలనే వృక్ష, జీవజాతులు మనుగడ సాగిస్తున్నాయని తెలుసుకుంటున్నాం. భూగోళం దేవుని చిత్తాన్ని (ఉద్దేశ్యాన్ని ) చక్కగా మానవుల పట్ల నెరవేరుస్తూ తగిన ఆహారాన్ని, ఇతర అనేక అవసరాలను తీర్చవాటిని అందిస్తున్నదని తెలియనివారెవరు?

★ **ఎట్లనగా భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే ) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును.**

ప్రియులారా ! పై దేవుని వాక్యం బైబిలునందు ఎప్పటిది? ఓ సారి ఆలోచించండి. సుమారు క్రీ.శ. మొదటి శతాబ్దంలో వ్రాయబడిందని బైబిలు పండితుల అంచనా. అప్పటి మానవులకు ఇప్పుడు మనకున్నంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లేదు. అయినా భూమి వర్షాన్ని పీల్చుకుని సస్యశ్యామలమై మనకొరకు ఫలిస్తుందని వ్రాయబడింది. వ్రాసినవాడు పౌలైనా వ్రాయించినవారు దేవుడే సుమా ! ఎందుకనగా దేవునికి మాత్రమే పై విషయం తెలుసు గనుక ! పౌలు కంటే ముందున్న ప్రవక్తల ద్వారా దేవుడు వ్రాయించిన మరొక వచనం బైబిలు నుండి చూడండి.

★ **ఆయన ఆజ్ఞ ఇయ్యగా జలరాసుల ఆకాశమండలములో పుట్టును, భూమ్యంత భాగములలో నుండి ఆయన ఆవిరి ఎక్కజేయును, వర్షము కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును, తన ధనాగారములలో నుండి గాలిని రావించును.**

పై మాట క్రీ.పూ. సుమారు 800 సంవత్సరాల క్రితందని అంచనా. ఆలోచిస్తే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. అప్పటి దినాలలో అంత ఖచ్చితంగా వర్షం కురియుటకు కారణం వ్రాయబడింది. అప్పటి మనుష్యులకు అది అందని జ్ఞానం. నేటి దినాలలో వున్న మనకైతే ఆ సంగతి శాస్త్రజ్ఞుల వల్ల తెలియజేయబడి పాఠ్యాంశాలుగా నేర్చుకున్నాం. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి శాస్త్రవేత్త కనుగొన్న విషయాన్ని మనం వెంటనే ఎటువంటి సందేహం వ్యక్తపరచక నమ్ముతాం. దేవుని గ్రంథంలో ఇటువంటివనేక విషయాలు చదివి, గ్రహించి, ధ్యానిస్తే మనకంటే ఆధ్యాత్మిక విజ్ఞులెవరుంటారు? ఆలోచించండి. దేవుని శాసనాన్ని సృష్టి ఎంత చక్కగా నెరవేరుస్తుందో, దానిని బట్టి దేవుని ఆశీర్వాదం ఎంతగా పొందుతుందో లేఖనాలలో గల కొన్నింటిని చూశారు. అనేకులు దేవుని ఆశీర్వాదాలు పొందకపోవుటకు కారణం ఏంటని ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా ? లేక దేవునిపై నిందలేస్తున్నారా ? ఆలోచించి సరిచేసుకోవల్సిన అవుసరత అందరికి ఎంతైనా ఉంది. మనలో కూడా అనేకులు దైవాశీర్వాదాలు పొందకపోవుటకు కారణం దేవుని దేవునిగా మహిమపరచకపోవుటయేనన్నది ఎరగాలి. సర్వసృష్టి ఆయన శాసనాన్ని పాటిస్తుంది. ఆయన రూపంలో చేయబడి స్వతంత్రులైన మనుషులు ఆయన శాసనాన్ని ధిక్కరించుటయే శ్రమలకు కారణం అని ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిదని ఆధ్యాత్మిక వాదుల భావన. సర్వ సృష్టి ఆయన శాసనాన్ని సక్రమంగా పాటిస్తున్నట్లు బైబిలునందు అనేక సంగతులు వ్రాయబడ్డాయి. వాటిన్నింటిని అర్ధం చేసుకొనునట్లు మానవులకు తగిన జ్ఞానం , బుద్ధి, వివేకం అనుగ్రహించుటకు ప్రభువైన యేసుక్రీస్తు దేవునికి మనకు మధ్యవర్తిగా ఈ లోకానికి వచ్చారు. ఆయనలా వచ్చినట్లు క్రైస్తవులు తలంచుటకు కారణం యేసుక్రీస్తును గురించి బైబిలునందున్న వచనాలే సాక్ష్యాలు.

★ **మనము సత్యవంతుడైన వానిని** (తండ్రియైన దేవునిని) **ఎరుగవలెనని దేవుని కుమారుడు** (ప్రభువైన యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమును గ్రహించి యున్నాడని యెరుగుదుము**

యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆ వాక్యమే శరీరధారియై మన మధ్య నివసించెనని చెప్పిన బైబిలునందున్న వాక్యాలు మనకు తెలుసు.

నీ (దేవుని) వాక్యము (యేసుక్రీస్తు ) వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును అని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు ప్రపంచానికి వెల్లడి అయిన సంవత్సరాల తరువాతనే మానవులు విశ్వానికి, లోకానికి సంబంధించిన అనేక అత్యద్భుత అవిష్కరణలు చేసారు. శాస్త్ర సాంకేతక పరంగా అనేక విషయాలను లోకానికి తెలిపారని చరిత్రను చూస్తే సులువుగా తెలుస్తుంది. మనకోసం మనమున్న భూమిని గురించి దేవుని శాసనంలో కొన్నింటినే ఇంతవరకు మనం ధ్యానించాం. ఆ 'శానసకర్త' శాసనాలనెన్నింటినో చదివి, ధ్యానించే భాగ్యం మనకు కలిగింది. అది దేవుని కృప మాత్రమే! మనందరి ఆధ్యాత్మిక మేలుల కోసం.. బైబిలునందున్న సర్వోన్నతుని శాసనాలను అందరికి తేటపరచుటకు మాకు తగిన జ్ఞానం , శక్తి కొరకు ప్రార్ధిస్తారు కదూ! రాబోయే సంచికల్లో మరెన్నో దేవుని మర్మాలను పరిశోధిస్తూ తెలుసుకుందాం.

*<u>గమనిక</u>* : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

## యేసు రూపాంతరము చెందుట

**(మత్తయి 17:1-8, మార్కు 9:2-8, లూకా 9:28-36)**

యేసు తన శిష్యులలో పేతురు, యాకోబు మరియు యోహానను ముప్వురను వెంట తోడ్కొని యొక కొండ మీదికి ప్రవేశించెను. (చరిత్ర ప్రకారమిది హెర్మోను కొండ శిఖరములలో నొకటిగా గుర్తింపబడినది కావున కొందరు ఒలీవ కొండగా గాని, మరికొందరు తాబ్గోరు కొండయనిగాని ఊహించరాదు). అచటనే ఆయన ప్రార్థించుచు వారి యెదుట రూపాంతరము (Transfiguration) పొందెను. అనగా తన రూపునే మార్చుకొనెను. (ఇది రోమా 12:2లో 'ఆత్మీయ మార్పు'గాను. మరియు 2 కొరింథీ 3:18లో 'పోలిక' గాను సూచింపబడినది). ఆయన తెల్లని వస్త్రములు ప్రకాశమానమై ధగధగ మెరియుచుండెను. ఈ లోకపు చాకలి ఆ బట్టలనంత తెల్లగ చలువ చేయలేడు. యేసు ముఖము సూర్య తేజస్సుతో ప్రకాశించుచు మారు రూపు నొందెను.

ఇద్దరు మనుష్యులాయనతో మాటలాడు చుండిరి. వారిలో నొకరు క్రీ.పూ. 16వ శతాబ్దమునకు చెందిన మోషే, మరోకరు క్రీ.పూ.9వ శతాబ్దము వాడైన ఏలియా అను ప్రవక్తలు. వారి రువురును మహిమ తో నగుపడి యోరూషలేములో నేరవేర్చబోవు క్రీస్తు యేసు నిర్గమమును గూర్చి ఆయనతో చర్చించు చుండిరి. రాత్రి సమయమగుట వలన ఆ శిష్యులు ముగ్గురు నిద్రమత్తు నుండి మేల్కొని యేసు మహిమను, ఆయన చెంత నిలచిన పూర్వపు ప్రవక్తల నిరువురను కను గొనిరి. కాని ఆ ప్రవక్తలు యేసుని విడచి వెళ్ళిపోవు చుండగా పేతురు ఆయనతో - బోధకుడా! మన మిక్కడ నుండుట మంచిది; నీకిష్టమైన యెడల యిక్కడ నీకొకటి, మోషేకొకటి, ఏలియాకు మరొకటి -మొత్తము మూడు పర్ణశాలలు మేము కట్టుదుమని చెప్పెను. చూచిన అద్భుత సంఘటనతో మిక్కిలి భయభ్రాంతు లయిన వారిలో పేతురు తొందరబాటులో తగురీతి మాట్లాడనేరక తికమకపడి అట్లనెను. వెనువెంటనే వారినొక ప్రకాశమానమైన మేఘుమావరించి దానినుండొక శబ్దమిట్లు వెలువడినది- 'ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించు చున్నాను, ఈయన మాట వినుడి'. దానితో 'బోయనేర్గెసు' (ఉరిమెడువారు)గా పేరుగాంచిన వారితోపాటు సీమోను పేతురు కూడ విస్మయమొంది బోర్లపడి మిక్కిలి భయపడెను.


బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చీపురుపల్లి, విజయనగరం

విస్తుపోయిన ముగ్గురు శిష్యుల యొద్దచేరి యేసు వారిని ముట్టి - లెండి, భయపడకుడనెను.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**ముత్యాల సరాలు | పేదలను ప్రేమించు**

**నేను చూశాను ఆకలితో అల్లాడి మర్రిచెట్టు క్రింద మరణించిన ముసలివాణ్ణి. వంతెన క్రింద నిండు చూలాలు ప్రసవించిన ప్రాణం కోల్పోయిన దృశ్యాన్ని, తల్లి లేక తండ్రి లేక ఏడుస్తూ ముంజేతుల కళ్లు తుడుచుకుంటూ మురికి కాలవ ప్రక్కన నిద్రించిన మూడేళ్ల పసి బాలున్ని, క్షయగ్రస్త భార్య ఇక బ్రతకదని డాక్టర్లు చెప్పినప్పుడు వణికిపోయిన అశక్త చిన్న ఉద్యోగిని, నేను చూశాను. మూర్తీభవించిన దైన్యాన్ని, హైన్యాన్ని శవాకార వికారుల్ని, ఈ బాధామయ గాధల్ని వినేదెవరు? పేదల క్షుదార్తి తీర్చేదెవరు. ఇలా చదువుకుంటూ పోతే వెంటనే గుర్తుకు వచ్చేది, గుర్తు రావల్సింది క్రొత్త నిబంధనలోని (బైబిల్లో భాగం) వాక్యాలు "దయగలవారికి దేవుని దయ దొరుకుతుంది." "నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో ఇతరులను, పేదవారిని, అలా ప్రేమించు". "అనాదల్ని వితంతువులను కష్టాలలో ఆదుకో". మానవ కాళ్యాణం కోసం శిలువపై ప్రాణాలర్పించిన యేసు జీవిత చరిత్ర కూడా ఉండే ఆ క్రొత్త నిబంధన కోసం వ్రాయండి (564 పేజీలు) ఉచితంగా పంపిస్తాం.**

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**<u>టిప్స్:</u>**

❑ స్వచ్ఛమైన బాదం నూనె చర్మానికి చక్కని టానిక్‌లా పనిచేస్తుంది. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీములు, లోషన్లకు బదులుగా ఆల్మండ్ ఆయిల్ వాడకం మంచి ఫలితాలనిస్తుంది. చలికాలంలో అన్ని రకాల చర్మతత్వాల వాళ్లూ దీనిని వాడవచ్చు. ముఖంతో పాటుగా చేతులు, కాళ్లకు కూడా (చలికి ఎక్స్‌పోజ్ అయ్యేంత వరకు) రాస్తుంటే మాయిశ్చరైజర్‌గా పని చేస్తుంది. చర్మం మీదున్న మచ్చలు, గీతలు వంటివి తొలగిపోతాయి.

❑ ఒక్కొక్కసారి స్నానం చేసినా, ఏ సబ్బుతో ముఖం కడిగినా తాజాగా ఉన్నట్లనిపించదు. కాలుష్యం చర్మరంధ్రాల్లో పట్టేసినప్పుడు, జిడ్డు మరీ ఎక్కుగా ఉన్నప్పుడు ఇలా ఉంటుంది. ఈ సమస్యపోయి ముఖం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే బొప్పాయి గుజ్జు చక్కని మందు. మమూలుగా ప్యాక్‌కు వాడేకంటే ఎక్కువ మోతాదు గుజ్జు అవసరమవుతుంది. ముందుగా సగం గుజ్జును ముఖానికి, మెడకు పట్టించాలి. పది నిమిషాల తర్వాత తుడిచేసి ముఖానికి ఆవిరిపట్టాలి. ఆవిరి పట్టిన తరువాత మిగిలిన గుజ్జుతో ప్యాక్ వేయాలి. ఆరిన తరువాత చన్నీటితో కడగాలి.

<u>లోకోక్తులు</u>

❋ *ధైర్యం పుణికి పుచ్చుకోవటానికి తగిన ఆయుధం అహింస - గాంధీ*

❋ *ఆస్తుల కంటే ఖ్యాతి గొప్పది. ఈ శరీరం నశించినా నిలిచేది అదే -సర్ జగదీశ్ చంద్రబోస్*

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 8 సంచిక : 8 2013 డిసెంబర్ 1-15



# ప్రతిస్పందనుందా?!

లోకంలో మనమనేకసార్లు స్పందన కన్పరుస్తుంటాం. ఆ స్పందనల్లో మాటసాయముండొచ్చు లేక చేసాయముండొచ్చు. అందుకు తగిన విధంగా ఎదుటివారు తమ ప్రతిస్పందన కన్పరిస్తే మనకెంతో ఆనందం కల్గుతుందనుట నిర్వివాదాంశం. ప్రతిస్పందన కన్పరచు ప్రతి వారూ లోకంలో గుర్తించబడతారు. తగిన సమయమందు గౌరవించబడతారన్నదీ నిర్వివాదాంశమే. 'ప్రతిస్పందనలో' కృతజ్ఞతాభావం కన్పడుతుంది. కన్పడాలి కూడా! 'ప్రతిస్పందించే' అలవాటున్నవారే దేవునిలో బహు బలంగా ఎదుగగలరు. దేవుడు మన పనిని బట్టి, ప్రార్థనలను బట్టి తన చిత్తప్రకారం అనుకూల సమయమున స్పందిస్తారు. అందుకు తగ్గ ప్రతిస్పందన తమ జీవితాల్లో కన్పరచు వారందరూ రాబోవు కాలంలో మహిమ పరచబడతారు. అందుకు బైబిల్లో ఎన్నో వాక్యాలు నిదర్శనంగా కన్పడతాయి. కాబట్టి దేవుడు మన యెడల చేసిన ప్రతి కార్యాన్ని బట్టి కృతజ్ఞతాస్తుతులర్పిస్తూ, మన 'ప్రతిస్పందనను' కన్పరుస్తూ మున్ముందుకు సాగుదాం. అదే జీవిత పరమార్థమని గుర్తించుటయే విజ్ఞుల లక్షణం. స్పందన లేనిది, 'ప్రతిస్పందించనది' కేవలం 'శవం' మాత్రమే! వాక్యంలో ఉన్నట్లు జీవించుచున్నావన్న పేరైతే ఉంది గాని మృతుడివే అన్న దేవుని మాట మన యెడల ఎవ్వరికీ కానరాకుండేట్లు జీవించినంతకాలం జాగ్రత్త పడదాం. ఎవరు మన యెడల స్పందించినా తగు విధంగా మన 'ప్రతిస్పందనను' వీలున్నంతమట్టుకు తక్షణమే తెలుపుతూ లేక కన్పరుస్తూ దేవునిలో మన యాత్రను సాగిద్దాం. మహిమనుండి అధిక మహిమలో ప్రవేశిద్దాం. అందుకు సహాయకులు పరలోకపు తండ్రియైన దేవుడే! మన ప్రభువైన యేసుక్రీస్తు వారే మనల్ని అంతం వరకు స్థిరపరచువారు!! స్పందనకు తగు విధంగా ప్రతిస్పందించండి. పరలోకపు ఆశీర్వాదాలు పొందేందుకు అదో సులువైన మార్గమని గుర్తెరగండి!!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రుల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

మనిషి జీవితంలో ప్రతీ క్షణం, ప్రతీ అణువు తిరిగిరానివే. మనిషి జీవితంలో కాలానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అలాగే మనిషి శరీరంలో ఉన్న ప్రతి కణముకు అంతే ప్రాముఖ్యత ఉంది. కాలాన్ని ఎలాగైతే వెనుకకు తీసుకురాలేమో మనిషి శరీరం కోల్పోయిన ప్రతీ కణాన్ని వెనుకకు తీసుకురాలేరు. అవయవాలనైతే అమర్చగలరు. మనిషి శరీరంలో రోజుకు కొన్ని కోట్ల కణాలు జన్మిస్తూ మరణిస్తున్నాయి. వీటిని ఎలా తీసుకువస్తారు? మన శరీరంలో రోజుకు ఇన్ని వేల కణాలకు జరామరణాలు సంభవిస్తున్నాయని మనకే తెలియదు! పరిశోధకులకు తెలిపితే తెలుసుకుంటున్నాం. మనుష్యులకు విజ్ఞానం పెరుగుతున్న కొలదీ శరీరంపై పరిశోధనలు జరిగిస్తూనే ఉన్నారు. వారు తమ పరిశోధనల్లో శరీరంపై పూర్తిగా ఓ ధృవీకరణకు రాకపోవుటను బట్టి చూస్తుంటే మనిషి శరీరం ఎంత అద్భుతమైనదో ఇట్టే తెలుస్తుంది. ఇప్పటికే కాదుగాని మరెప్పటికీ మనిషి శరీరాన్ని గూర్చి ఎవరూ పూర్తిగా ఓ ధృవీకరణకు రాలేరని బైబిలు భాష్యం చెబుతుంది. **ఎందుకంటే మానవ శరీర నిర్మాణం దేవుడు చేసిన గొప్ప కార్యం.** అంతేకాకుండా మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇలా ప్రతి విషయమూ ఓ అద్భుతమే. అందులో గతించిన దేన్నీ తిరిగి తీసుకురాలేము. యవ్వనాన్ని జీవించినంతకాలం అనుభవించాలని ఎందరో ప్రయత్నిస్తూనే ఉన్నారు. అందులో సఫలీకృతులు కాలేకున్నారు. అలా ప్రయత్నించుటకు వారి స్వార్థబుద్ధియే కారణమని భావించొచ్చు. అందుకు అట్టివారు డబ్బును ఆధారం చేసుకొని ఎన్నో పరిశోధనలు చేయించారేగాని విజయం సాధించలేకపోయారు. ఎవరైనా చివరకు మరణిస్తారే గాని జీవితంలో వెనుకకు మరలిపోవుట అసాధ్యం. అది తెలియక ప్రయత్నించినవారెందరో వారి యవ్వనాన్ని తిరిగి పొందలేకపోయారు. దేవుడు అందరికీ సమానంగా ఇచ్చినది మనిషి జీవనం. అందరికీ ఒకేలా ఉంటుంది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇవన్నీ ప్రతి మనిషి జీవితంలో జరుగుతున్నాయి. దానిని అనుభవించక శాశ్వత కాలం యవ్వనాన్ని అనుభవించాలన్న కోరిక దురాలోచనతో కూడిన దుష్క్రియే సుమా! సుఖదు:ఖాలను అనుభవించాలని మనిషి శరీరంలో వాటిని దేవుడు పెడితే, దానిని అదిగమించాలని చేస్తున్న ప్రయత్నాలు తుదకు వారికే వ్యసనమవుట ఖాయం. అలా వృధాచేసే కాలాన్ని దేవుని ఎరుగుటకు, దేవునిలో ఎదుగుటకు ఉపయోగించకపోవుట ఎంతో బాధాకరం. దేవుని తెలుసుకోకుండా జీవితాన్ని ముగించుకొనుట మానవ జన్మకు సార్థకతను చేకూర్చదన్న ఆధ్యాత్మికుల మాటలు ఆచరించదగినవే సుమా! దేవునిలో ఉండి ఆయన క్రియలను అర్థంచేసుకోని అనేకులు సృష్టికి భిన్నంగా ప్రవర్తిస్తుంటారు. విజ్ఞాన ప్రపంచంలో మనిషి అభివృద్ధి చెందుతున్నాడని అనుకుంటున్నారే గాని దేవుని జ్ఞానంతో సరిపోలిస్తే అజ్ఞానులుగా కనబడతారని ఎరుగకున్నారు. దాన్ని ఎరిగేవారే దేవునికి చేరువౌతారన్నది దేవుని లేఖనం. యేసుక్రీస్తు జీవించిన కాలంలో శాస్త్రులు, పరిశయ్యులు, యాజకులు అలా అనేకులు ఉన్నారు. ఎందరున్నను ఇప్పటికీ క్రైస్తవులమైన మనం నోరార ఉచ్ఛరించే పేరు యేసుక్రీస్తే గాని మరేఒక్కరి పేరు కూడా ఉచ్ఛరించం. యేసుక్రీస్తు దేవుని జ్ఞానాన్ని, ప్రేమను, దేవుని ఉన్నతత్వాన్ని ప్రకటించారే గాని మనుష్యుల విజ్ఞానంలో ఎదిగి దానికోసం తన జీవితాన్ని అర్పించలేదన్నది గమనార్హం. ఇప్పుడు చెప్పండి! యేసుక్రీస్తు గొప్పవారా? ప్రభువుతో పాటు సమకాలీనులై ఉన్నవారు గొప్పవారా? క్రీస్తును మాదిరిగా తీసుకుంటున్న ఇప్పటి క్రైస్తవుల జీవితాలు అలా లేవేందుకు? యేసుక్రీస్తు వలే క్రైస్తవులు కూడా వారి భావితరాలకు మాదిగా ఉండాలి కదా. ఉంటున్నారా? అంటే అత్యధికశాతం లేరనే చెప్పాలి. దేవునిలో ఎదగాలని వారిని తన మార్గంలోకి తీసుకువస్తే వారు మాత్రం లోకంలో ఎదుగుటకు ఉత్సుకత చూపుట, వెంపర్లాడుట ఎంత విడ్డూరం. దేవుడు చూస్తూ ఊరుకోరు సుమా! లెక్క అడిగే సమయం ఆయన చేతిలోనే ఉంది. అది గ్రహించి దేవునిలో ఎదుగుటకు వేగిరపడాలి. లేకుంటే ముగింపు జీవితం అతి భయంకరంగా ఉంటుంది. ప్రారంభంలో ఎంత బాగున్నా ముగింపులో పాడైపోతే అది వారి జీవిత గమనాన్నే మార్చి తదుపరి జీవనాన్నే హరిస్తుంది. అందువల్ల ముగింపులో కూడా బాగుండాలంటే అది దేవుని మార్గంలోనే సాధ్యం. గమనిస్తారు కదూ..!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?! :*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా: POST BOX NO. : 2, OLD DAIRY FARM POST
ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.
*Head Office* : Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.
9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

పాఠకులకో శుభవార్త..!
తెలంగాణ జిల్లాలకు మరింత అందుబాటులోకి రానుంది
మీ అభిమాన సంచలనాత్మక...
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER
POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST. ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in
వివరాలు వచ్చే పేపర్లో...!

# అవునా? కాదా?



డి. సోలోమోన్ రాజు
విశాఖ

కొంతమంది తమకు సహాయము చేసే స్తోమతవున్నా తమతో అనుబంధం ఉన్నవారికేతప్ప మరొకరికి సహాయము చేయరు తమతోనే కాదు యేసుతో అనుబంధము ఉన్నవారందరికీ చేతనైన సహాయము చేయాలని అనుకోరు. కొంతమంది సహాయము చేయకపోగా చేసేవారికి అడ్డుతగులుతున్నారు. క్రైస్తవ్యం అంటే ఇదేనా? నిజక్రైస్తవులకు తెలిసేది 'హెల్ప్' కాని 'సెల్ఫ్' కాదు . లేకపోతే ఆ క్రైస్తవ్యం <u>నామకార్థం</u> తప్ప <u>యదార్థము</u> కాదు. <u>యదార్థము</u> ఉన్న వారికే తినడానికి <u>పదార్థం</u> చివరకు <u>పరమార్థం</u> లభిస్తుంది.

# వేల్పులలో నీవంటివారెవరు?



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

**<u>స్వరము :</u>** యెహోవా స్వరము బలమైనది. ప్రభావముగలది. ఆయన స్వరము అగ్నిజ్వాలలను ప్రజ్వలింపజేయును.

**<u>శాసనములు :</u>** ఆయన శాసనములు నమ్మదగినవి. శాశ్వతమైన నీతిగలవి

**<u>న్యాయవిధులు :</u>** ఆయన న్యాయవిధులు యథార్థములైనవి, నీతిగలవి. సత్యమైనవి. కేవలము న్యాయమైనవి.

**<u>ధర్మము :</u>** యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది అది కనులకు వెలుగిచ్చును.

**<u>కృప :</u>** యెహోవా కృష ఉత్తమమైనది. ఆకాశముకంటే ఎత్తైనది. ఆయన కృప మన యెడల హెచ్చయినది. కృప అమూల్యమైనది.

**<u>రాజ్యము :</u>**ఆయన రాజ్యము నీతి, సమాధానము పరిశుద్ధాత్మయందలి ఆనందము. రాజ్యమునిత్యమది.

**<u>రథములు :</u>** సహస్రములు సహస్రసహస్రము.

**<u>సైన్యములు :</u>** సైన్యములకు అధిపతియగు యెహోవా అని పేరు. వేవేల సైన్యములకు అధిపతి.

**<u>స్థితి :</u>** ఉన్నవాడు, అనువాడు, ఆదియు, అంతమునైనవాడు, అల్ఫయు, ఒమెగయు, ఆయన కిష్టమైనవన్నియు ఆయన జరిగించువాడు.

**<u>మహిమకార్యములు :</u>** ఆకాశమును దానిలో ఉన్నవి. భూమియు, దానిలోనున్నవి. సముద్రమును దానిలోనున్నవన్నియు, సృజియించినవాడు. కేవలము ఆయన నోటి ఊపిరివలన సర్వసమూహములు కల్గెను. శూన్యమండలముపైని భూమిని వ్రేలాడజేసెను. ఆయన జలములకు హద్దు నియమించెను. ఆయన ఊపిరి విడువగా ఆకాశవిశాలమునకు అందము వచ్చును. జానతో ఆకారమును కొలవగలిగినవాడెవడు? (యెహోవా తప్ప). పర్వతములను త్రాసులో తూచగలవాడెవడు? (యెహోవా తప్ప). వర్షమునకు కట్టడ నియమించినవాడు. ప్రయాణమును బట్టి జలములకు ఇంతకొలత అని నియమించినవాడు. ఉరుముతో కూడిన మెరుపునకు మార్గమేర్పరచెను. అగోచరుడు, వెలుగునివసించుచోటు, ఎవరికి తెలియును? (యెహోవాకు తప్ప) మంచుబిందువులను పుట్టించువాడెవడు? (యెహోవా తప్ప). ఆకాశమండలము యొక్క కట్టడలు, తెలిసినవారెవరు? (యెహోవా తప్ప). తన పుడిషిటితో జలములను కొలచిన వారెవరు? (యెహోవాతప్ప) దేవుని ఊపిరివలన మంచుపుట్టును. మేఘములను తనకు వాహనముగా చేసికొని, గాలి రెక్కల మీద గమనము చేయువాడు. ఆయన సన్నిధికాంతిలోనుండి నిప్పుకణములు పుట్టును. తన కరుణతో నరునికి నిర్దోషత్వమును. తన నిత్యసంకల్పముతో తను పంపిన కుమారుని విశ్వసించినవారి విమోచనమును గావించి. తాను నిర్మించి, క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిలో నివాసములు, ఏర్పరచిన వాడు, సర్వశక్తుడు.

**<u>గమనిక :</u>** యెహోవా యొక్క మహిమాతిశయములను పొగడగ నేనెంతటిదానను? కారణం...
ఈ విశాలాకాశం, కాగితముగ మారి, సముద్రములన్నియు సిరాగమారి, చెట్లకొమ్మలన్నియు కలములుగమారి, ఆయన మహిమ వరి&షంచినా సరే తరగనిది. అని భక్తుల ఉవాచ. కనుక నాయీ చిన్న ప్రయత్నం సముద్రంలో కాకిరెట్టంత పరిమాణంకన్నా చిన్నది.

**యుగయుగములకు ఆయన మహిమ నిత్యముండును గాక!**

# దేవున్నే ఎరగలేనంత బిజీ జీవితమా?

❑ జీవితం బిజీ బిజీయా? ❑ ఎవరేం చెప్పినా నమ్మేయడమేనా?

❑ అది నిజమా కాదాయని బైబిల్లో చూచే సమయమే లేదా?

❑ అయితే చెడిపోతావ్ జాగ్రత్త!

ఎవరైనా చెప్పింది గుడ్డిగా నమ్మేయడమే గాని అది సత్యమా కాదాయని బైబిల్లో వెదికేందుకు అనేకులకు సమయమే ఉండదు. అదే ఎవరైనా ఏదైనా ఇస్తానన్నారంటే చాలు! దాన్ని తెచ్చుకొనేందుకు ఎంత సమయమైనా ఉంటుంది. అట్టి కోవకు చెందిన వారందరూ దేవునిలో భ్రష్టులే సుమా! మారుమనస్సు వారికే అవసరం. అది గుర్తించి అట్టివారు ఇకనైనా మారాలి. తమ జీవితంలో అట్టి మార్పుకు చోటివ్వకుంటే తుదకు నాశనమగుట ఖాయం. మార్పు చెందితే ఆశీర్వాదాలన్నవి నేర్చుకుంటున్న దేవుని వాక్యం వల్ల వాటంతటవే వస్తాయి. ఎవరేం చెప్పినా గ్రుడ్డిగా అవే దేవుని ఉద్దేశ్యాలని నమ్మితే చెడిపోతారు, జాగ్రత్త పడండి. బైబిల్లో చదివి గ్రహించండి.

ఇద్దరు, ముగ్గుర్ని వాటిపై వివరణలు అడగండి. వాటిలో లేఖనానుకూలంగా ఉన్నవాటిని తీసుకోండి. అట్టి ఆసక్తి, మనస్సు మీకుంటే సర్వసత్యమేంటో తెలుసుకొనేందుకు దేవుడే సహకరిస్తారు.




❑ ప్రార్థన చేయాల్సిన విధానం..

**<u>దేవునికి చేరేవి.. చెందేవి!</u>**

➡ నన్ను రక్షించి, మీ కుమారుడైన యేసుక్రీస్తు రక్తం ద్వారా నన్ను విమోచింపజేసారు...

➡ మీ చిత్తము నెరవేర్చుటయే నాకప్పగించిన పని నెరవేర్చేందుకు తగిన శక్తి, జ్ఞానం, వివేకాన్ని కోరుట...

➡ 'సువార్త' ప్రచురించే, ప్రకటించే పనిని ఎట్టి ఆటంకాలు లేకుండా జేసేట్లు సమయాన్ని, వాతావరణాన్ని అనుకూలపర్చమనుట...

➡ మీ పరిచర్య నా ద్వారా జరిగి, అది అనేకులను పురిగొల్పేట్లుండాలనుట...

➡ నిద్రించిన వెంటనే మీలోకాన నన్ను చేర్చుకుంటారన్న నమ్మకంతో... ఈ జీవితంలో అట్టి 'భాగ్యాన్నిచ్చినందుకు' స్తోత్రము చెల్లిస్తున్నా...

➡ నా ప్రార్థన విని ప్రతి మనవులు సఫలం చేసిన మీ ప్రేమనుబట్టి యేసుక్రీస్తు నామమున మీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నా...

**<u>సాతానుకు చేరేవి.. చెందేవి!</u>**

**▼ ధనం, కార్లు, మేడలు, బంగళాలు, విల్లాలు వస్తువులు, వాహనాలు కావాలంటున్నా...**

**▼ లోకాశ,నేత్రాశ, జీవపుడంబం కోరినా...**

**▼ ప్రొద్దున లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనే వరకు అది ఇది కావాలన్నా...**

**▼ జీవితం దేవునికి ఇష్టమైనట్లు లేకున్నా..**

**▼ తమకిష్టమైన విధంగా జీవిస్తున్నా...**

**▼ లోకమహిమే నడుపుతున్నా...**

**ఆ ప్రార్థనలు చేరేవి సాతానుకే! ఎందుకంటే అవన్నీ సాతానువే. జాగ్రత్త సుమా!**

దేవునికి చేరే ప్రార్థన క్రైస్తవులెలా చేస్తారో పైన చదివారు. తద్వారా లోకం దాని మహిమ వారి పాదాల చెంతకు వస్తుందని అపో.కా.లో చూడగలం. కాబట్టి దేవుని ఏమి కోరుతున్నారో గమనించుకోండి. దేవుని కిష్టమైన విధంగా మన ప్రార్థనాంశాలు ఉంటే అందుకు అవసరమైనవన్నీ దయచేయగల దేవున్నే మనం కలిగున్నాం. ఆయనిచ్చిందాంట్లో శాంతి సమాధాన సౌభాగ్యాలుంటాయి. **<u>'దేవుడిచ్చినవేవీ సాతాను ఇవ్వలేడు. సాతాను ఇచ్చేవి దేవుని పిల్లలు పుచ్చుకోరు'.</u>** అందుకు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మనకు మాదిరి. సాతాను ఇవ్వ ఆశజూపినా 'వాక్యంతో' గద్దించి వెళ్లగొట్టారు. మనం కూడా ఆయనకుమల్లే దేవుని కుమారులమవాలంటే ఆయన చూపిన మాదిరే శరణ్యం.

సాతాను అధికంగా హెచ్చించి నేలకు ప్రడద్రోస్తాడు. మరణమే గతి. ఒకవేళ బ్రతికుంటే సిగ్గుతో ఈ లోకాన జీవించాలి. ఇప్పటికే మనకట్టి సాక్ష్యాలెన్నో కన్పడుతున్నాయి.. విన్పడుతున్నాయి.

మరోసారి చెబుతున్నా! మీ ప్రార్థనాంశాలు దేవునికిష్టమైనవిగా ఉండేట్లు చూచుకోండి. దేవునికిష్టమైన ప్రార్థనలను గురించి బైబిల్లో అనేక చోట్ల ఇంకా చదువగలం.

*<u>నిత్యజీవం కావాలంటే...</u>*

**★ యేసు ఆకాశమువైపు కన్నులెత్తి యిట్లనెను..... అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము. చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి 'భూమిమీద' నిన్ను మహిమ పరచితిని.**

ఈ ప్రార్థనలో యేసు మనకు చెబుతున్న దానికి తండ్రియైన దేవునినే సాక్ష్యంగా చూపుచున్నారు. తండ్రియైన దేవునిని, ఆయన కుమారుడు, మన ప్రభువైన యేసుక్రీస్తుని నిరంతరం బైబిలు ద్వారా ఎరగాల్సిందే. అందుకు బైబిలు చదువుట, గ్రహించుట, ఆచరణలో చూపుట తప్పని సరి! లేకుంటే నిత్యజీవం లేనట్లే. ఎందుకంటే పై మాటన్నది స్వయాన దేవుని కుమారుడైన యేసుక్రీస్తే. అందుకు సాక్ష్యం తండ్రియైన దేవుడే. వారు అబద్ధమాడనివారు. *ప్రేమతో.. క్రీస్తునందు బ్రదర్ కనకరాజు*

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

# అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

## నూనెలు వాటి ఉపయోగాలు

ప్రార్థన తైలం పేరు చెబుతూ స్వస్థతనిస్తాయంటూ నూనె డబ్బాలు, రుమాళ్లు అమ్మేవారు ధౌర్భాగ్యులు.. మోసగాళ్లు. ఆ మోసగాళ్ల బారిన పడొద్దని తెలియజేస్తున్నాం. దీని విషయమై బైబిల్లో ఏముందో తదుపరి వివరిస్తాం. మన మేలు కొరకు కొన్ని నూనెలు వాటి ఉపయోగాలు ఇక్కడ ఇచ్చాం.. తెలుసుకోండి.

- **ఆలివ్ ఆయిల్**ని లిక్విడ్ గోల్డ్ అంటారు. ఆలివ్ పళ్ల నుంచి తాజాగా నూనెను తీసి, సరాసరి వాడవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ని బాగా తగ్గిస్తుంది. కొలోన్, స్తన,చర్మ కేన్సర్‌కి విరోధి. కేన్సర్, గుండె జబ్బుల వారికి ఉత్తమం. స్ట్రెచ్‌మార్క్స్‌ని తగ్గిస్తుంది. జుట్టు రాలకుండా ఆపుతుంది.
- **ఆవనూనె** చలికాలంలో మాలిష్‌కి ఉత్తమం. తలపై మాలిష్ చేస్తే జుట్టు రాలదు. జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది. జలుబు, దగ్గుకి ఉత్తమం.
- **బాదంనూనె** విటమిన్ ఇ డి లతో శరీరానికి పుష్టిని కలిగిస్తుంది.
- **ఖర్జూరపు నూనె** ఇలెయస్ గినినసుయస్ అనే చెట్టు ఫలాల నుంచి దీన్ని తీస్తారు. దీన్ని ఆఫ్రికన్ ఆయిల్ పామ్ ట్రీ అంటారు. రుచి, రంగు లేని ఈ నూనె చర్మానికి, కీళ్లకి, ఎముకలకి పుష్టిని ఇస్తుంది. (మరికొన్ని నూనెలు వాటి ఉపయోగాలు రాబోవు పేపర్లలో వీలునుబట్టి ఇవ్వగలం. ఇంకా మీకేమైనా తెలిసినయెడల ఆ వివరాలను 'క్రైస్తవనాడు'కు విశాఖ కార్యాలయానికి పంపగలరు.

# దేవుని వాక్యపు శక్తి

'క్రైస్తవనాడు' పాఠకులకు మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు నామములో వందనములు. ఈ పత్రిక క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ఎంతో దీవెనకరముగా ఉండుటను బట్టి మరియు పత్రికాపరిచర్యలో వాడబడుచున్న ఎడిటర్‌గారి కుటుంబమును బట్టి దేవునికి స్తోత్రము. 'క్రైస్తవనాడు' అనేకులకు ఆత్మీయ ప్రోత్సాహమును, హెచ్చరికను, ఆదరణను వీటితో పాటు ప్రపంచమందలి దేవుని ఘనతను హెచ్చించు విధముగా క్రొత్త విషయాలను ఎప్పటికప్పుడు తెలియపరచుచున్నది.

క్రైస్తవనాడు' ద్వారా దేవుని వాక్యమును పంచుకోవడానికి అవకాశం కల్గినందుకు దేవునికి మహిమను చెల్లించుచున్నాను.

మనము దేవుని వాక్యపు శక్తిని గూర్చి ధ్యానము చేస్తూ ముందుకు సాగుదాం.

**'వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తమును భుజించు వానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును, నేను పంపిన కార్యమును సఫలము చేయును'** (యెషయా 55:10-11)

దేవుని నోటి మాటలకు మానవ జీవితాలను మార్చే శక్తి కలదు. భూమి మీద పడిన వర్షము మరియు మంచు భూమిని తడిపి భూమిలో నాటబడిన విత్తనము చిగిర్చి ఎట్లు వర్థిల్లునట్లు చేయునో అట్లే దేవుని నోట నుండి వచ్చు వచనము (దేవుని వాక్యము) మానవుని జీవితంలో ప్రవేశించి 'మార్పు' అను తన క్రియను జరిగిస్తుంది. దేవుని నోట నుండి వచ్చు మాట ఆయన ఉద్దేశించిన ఫలితమును రాబట్టును. ఆయన చిత్తమును నెరవేర్చును. అందుకు తగిన వనరులు కలుగజేయుట ద్వారా మరియు కావలసిన ఉపకరణములు అందుబాటులో ఉంచుట ద్వారా ఆయన మాటలు చెవిన బెట్టు వారి జీవితాలలో మార్పును, ప్రాణములకు నెమ్మదిని, ఆత్మకు తృప్తిని కలిగిస్తుంది.



బ్రదర్ జె. ఫిలిప్

ఆకాశమునుండి వచ్చు వర్షము, మంచు తమ స్వభావమునకు విరుద్ధంగా అనగా భూమిని తడుపకుండా మరలా ఆకాశమునకు వెళ్లవు. ఆలాగుననే మానవ జీవితమును మార్చగల్గి, 'దేవుడు ఇష్టపడు ఉద్దేశ్యమును నెరవేర్చగల సహజమైన శక్తి దేవుని వాక్యమునకు కలదు.'

<u>*అవిశ్వాసిని మార్చును :*</u> **'మీరు క్షయ బీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టినవారు'**... (1పేతురు 1:22-25)

మానవుడు దేవుని సత్యమునకు అనగా దేవుని వాక్యమునకు విధేయుడగుట చేత మనస్సునందు పవిత్రపరచబడి, జీవము కల్గినదియు మరియు ఎల్లప్పుడు నిలిచియుండెడిదియునైన దేవుని వాక్యమూలముగా విశ్వాసిగా మార్చబడును.

ఆరీతిన 'నూతన జీవితాన్ని పుట్టించే విత్తనమే దేవుని వాక్యము'.

**క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటి యందు నిలుకడగా ఉండుము.** ( 2 తిమోతి 3:14-15)

'పరిశుద్ధ వాక్యము మానవుడు రక్షణ పొందుటకు తగిన జ్ఞానమును తెలియజేయును.'

సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడనుకాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది - రోమ 1:16

' నమ్ముప్రతివానికి రక్షణ కలగజేయుటకు సువార్త దేవుని శక్తియై యున్నది'

**<u>2.పాపముతో పోరాడును :</u>** యౌవనస్థులు దేని చేత తమ నడత శుద్ధి పరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనేగదా? నాపూర్ణ హృదయముతో నిన్ను వెదకియున్నాను, నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను. - కీర్త 119:9-11

దేవుని వాక్యమును ఎరిగి విధేయత చూపినప్పుడు మనము సత్యమనే వెలుగులో పాపమును చూడగలము మరియు పాపము చేయుట వలన కలుగు ఫలితములు గురించి హెచ్చరించబడుదుము.

**<u>3.ఆత్మీయ ఎదుగుదలను కలుగజేయును:</u>** ప్రభువు దయాళుడని మీరు రుచిచూచియున్న యెడల సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణను, అసూయను, సమస్తదూషణ మాటలను మాని, క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగునిమిత్తము ఆపాలను అపేక్షించుడి.

పాలు త్రాగుట వలన శారీరక ఎదుగుదల ఏలాగు కలుగుతుందో అలాగే దేవుని వాక్యాన్ని అర్థము చేసుకొని విధేయులమైనప్పుడు, ఆత్మీయ ఎదుగుదల కలుగుతుంది.

ఆత్మయే జీవింపచేయుచున్నది, శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి - యోహాను 6:63

దేవుని వాక్యము ఆత్మకు ఆహారము గనుక దానిని ఆరగించి బలము పొందుము.

**<u>4. మన నిజమైన ఉద్దేశ్యములను స్వచ్ఛంగా కనబరుస్తుంది :</u>** ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది - హెబ్రి 4:12

మనము కొన్ని సార్లు గమనించలేనటువంటి అంతరంగిక, నిజమైన అభిప్రాయమును కనుపరచేశక్తి దేవుని వాక్యమునకు కలదు.

**<u>5. క్రీస్తు పోలికకు అనుగుణంగా మనలను మార్చుతుంది :</u>** మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడైయుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికిపోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవునుగదా. -యాకోబు 1:22-24

దేవుని వాక్యములోనికి చూచునప్పుడు మనము నిజముగా ఎలా ఉన్నామో చూపే అద్దం వంటిది. దేవుని వాక్యమునకు మరియు పరిశుద్ధ గ్రంథమునకు విధేయత చూపునప్పుడు జీవితంలో ఎటువంటి మార్పులు కలుగునో అది చూపును.

మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధికమహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము. -2 కొరింథి 3:18

దేవుని వాక్యమునకు అనుగుణముగా మనము విధేయత చూపినప్పుడు మన బుద్ధిలో, నడతలో, మాటలో క్రీస్తు పోలికకు ఇంకా దగ్గరగా మార్చబడతాము.

**పరిశుద్ధ బైబిల్‌ను పోలిన పుస్తకమును నీ వెన్నడును చదువలేవు, నీ జీవితాన్ని శాశ్వతంగా మార్చగలిగే శక్తిగల పుస్తకము ఇది ఒక్కటి మాత్రమే.**

**<u>లోకోక్తి</u>**

**➤ కళ అన్నది ప్రపంచాన్ని ప్రతిబింబిచే అద్ధం కాదు. కళ అన్నది ప్రపంచాన్ని సాగదీసి రూపుమార్చే సుత్తిలాంటిది.**

**- విశ్వనాథ సత్యనారాయణ.**




# జీవితాంతం లేనోళ్ళేనా?!

ప్రార్థనలో దేవున్ని ఎల్లప్పుడు అది ఇది కావాలంటూనే మీ జీవితం గడిచిపోతుందా? అయితే మీరు 'అడుక్కుంటున్న' వారే అంటున్న పెద్దల మాటను గురించి ఆలోచించండి. ఒక వ్యక్తి ఇంకోవ్యక్తిని ఏదైనా అడిగాడంటే అది ఆ వ్యక్తి దగ్గర లేనట్లే కదా! ఉండి అడుక్కున్న వారు దౌర్భాగ్యులే. వీరిని గురించి మాట్లాడుటే అనవసరం. దేవునిని అడిగే వారందరికి వారేమి అడుగుతున్నారో అది వారి దగ్గర లేనట్లేకదా. జీవితాంతం వరకు దేవునిని అడుగుతూ 'పోతే' ఎవరికైనా ఏం ప్రయోజనం. అందుకేనా దేవుడు ఈ జీవితాన్ని మీకిచ్చింది? ఆలోచించాలి. 'అడుక్కుంటున్న వారు' అన్న పదం వినుటకే మనకు మనసొప్పదు. అవునా? కదా? మీరూ ఆలోచించండి. 'మనమేమి అడిగినా' దేవుడు మనకిస్తారని మరకు తెలిపింది యేసుకీస్తు ప్రభువు. ఆయన మాటలు జీవముగలవి. వాటికి మరణం లేదు. అంటే అవి జరిగేవే గాని జరక్కుండా పోయేవి కావని మన మెరుగుదుము. అయితే వాక్యాలను చదువునపుడు అక్షర దోషం లేకుండా జాగ్రత్తగా చదవాలి. చదివిన దాన్ని గ్రహించేందుకు ధ్యానించాలి. యేసు చెప్పిన మాటలను పరిశీలిద్దాం....

మీరు నా నామమునుబట్టి దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దాని చేతును. (యోహాను 14:13)

పై వాక్యంలో యేసుక్రీస్తు నామములో మనమేమి అడిగినను పొందులేమన్నదే అత్యధికులకు తెలిసిన సంగతి. కొందరి బోధలు అలాంటివి. మరి! కానీ యేసు అక్కడలాంటి వాగ్దానం మనకివ్వలేదు. ఆయన నామమున మనమేది అడిగినా మన తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తునందు మహిమ పరచబడాలనే ఇస్తున్నారు. పై వాక్య భావము అదే. ఇప్పుడాలోచించండి... ప్రతి దినం మీరెన్నో లోక సంబంధ విషయాలలో అవసరమైనవెన్నో అడుగుతుంటారు. అడుగుట తప్పని నా అభిప్రాయం కాదు. అడిగిపొందిన వాటివల్ల యేసుక్రీస్తు ద్వారా దేవునిని మీరెంతవరకు మహిమ పరచగలుగుతున్నారు. అలా మహిమ పర్చబడేందుకు మీరడిగినవి ఉపయోగించనప్పుడు దేవుడు వాటిని మీకెందుకివ్వాలి? మనింటికొచ్చి అడుక్కొంటున్న ముష్టివాడు సహితం ఏదో ఓ మాటతో మనకు కృతజ్ఞత చెప్తాడు. కొందరైతే దీవించేస్తుంటారు. మనమిచ్చిన సామాన్యమైన 'దానం' అది. దానికే అంత ప్రతిస్పందన ముష్టివాడు కన్పరిస్తే అనుదినం దేవున్ని అడుగుతూ సొంతావసరాలు తీర్చుకొంటూ దేవునికృప, దీవెన, ఆశీర్వాదం అంటూ బ్రతికేస్తూ దేవునిని యేసు ద్వారా మహిమపర్చాలన్న సంగతిని మరచుట కడుశోచనీయం.

ప్రియులారా! ఇది చదివిన తరువాతైనా దేవుడు మీకేమి ఇస్తున్నా అవి కేవలం మీ ఒక్కరివే అనుకొనుట అవివేకం. మీలా అనేకులు ఈ లోకంలో కష్టాల్లో నుండొచ్చు. ఒకప్పుడు మీరెట్టి శ్రమలు దాటొచ్చారో అట్టి శ్రమలందున్న వారిని ఆదుకొంటారన్నదే దేవుని చిత్తమని ఎరగండి. ఇక్కడ మీకో సందేహం రావొచ్చు! మాకెచ్చినట్లే దేవుడు వారికీ ఇస్తాడేమోనని. అందరిలోను నాయకత్వ లక్షణాలుండవు. అందరూ 'ఇచ్చే' గుణం కలిగుండరు. మీరు శ్రమల్లో ఉన్నప్పుడు కూడా మీకున్న దాంట్లోనే దేవుని మహిమ పర్చారేమో ఓ సారి గుర్తుచేసుకోండి. కాబట్టే దేవుడు మిమ్మల్ని ఎంచుకొని మీ అక్కరకు మించినంవతు మీకిచ్చాడని గుర్తుంచుకోండి. మీ అక్కర తీరిన తర్వాతైనా అక్కరగలవారి అక్కరలు తీరుస్తారని నమ్మిన దేవుని కోరికను గమనించండి. అది గనమించక కోట్లకు పడగలెత్తిన మినిస్ట్రీల వారెందరో తమ దర్పాన్ని, ఆధిక్యతలను లోకంలో పోగొట్టుకొన్నారు. ఎందరో తమ వారిని తమ తదనంతరం మినిస్ట్రీలను నడిపేవారిగా తయారు చేసుకోలేకపోయారు. తమ కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకొన్నారు. అందుకు దైవోగ్రతయే కారణమంటున్న లేఖన ప్రేమికుల, విజ్ఞుల మాటలను ఇప్పటికైనా చెవిన పెట్టండి. కుటుంబ సాక్ష్యం పోగొట్టుకొంటే యేసు ద్వారా దేవున్నెలా మీరు మహిమ పరచగలరు. అయినా సరే తగుదునమ్మా అంటూ మీరు దేవున్ని మహిమపర్చడానికి బయల్దేరినా ఇబ్బందులు ఎదురవవచ్చు. ఎవరైనా మిమ్మల్ని ఆ సయంలో ప్రశ్నించి నిలదీయొచ్చు. మీ బ్రతుకులే బాగాలేవు, యేసు మిమ్మల్నే బాగుచేయలేదు, మీ కుటుంబస్థులకే మంచి సాక్ష్యంలేదు, అసలు మీకే మంచి సాక్ష్యం లేదు ఇక మీరేంటి మాకు చెప్పేది? అన్న ప్రశ్నలు వేస్తే మీ జవాబేంటి? ఆలోచించాలి. మంచి సాక్ష్యంతో యేసుక్రీస్తు ద్వారా మన తండ్రియైన దేవుడు మహిమపరచబడాలంటే వాక్యంలో ఉన్నట్లు యేసుక్రీస్తు నామములో దేవున్ని అడిగి మనం పొందిన వాటితో దేవున్ని మహిమపర్చాలి. తద్వారానే మనకు మహిమ. ఇది గుర్తించుటే క్రైస్తవ లక్షణం. ఆ లక్షణం మీకుందో లేదో చూచుకోండి. విదేశీ, స్వదేశీయులచే దేవుడు ఆయాచితంగా ఇప్పించిన, ఇప్పిస్తున్న సొమ్ములతో ఆస్తులు కూర్చకండి. విలాసాలు వెలగబెట్టకండి. లోకాన్ని దేవునివైపు చూచేవారిగా మనందరి ప్రవర్తనలుండాలన్నది గ్రహించండి. లేదా! 'నేను వారి ప్రవర్తన ఫలమును వారనుభవింపజేసెదను' అన్న దేవుని వాక్యాన్ని బట్టి ప్రవర్తనకు తగిన ఫలం అనుభవిస్తున్న అనేక సాక్షులు మనకు కన్పడుతూనే ఉన్నాయి. వారిని బట్టియైనా జాగ్రత్తపడాలి. దేవుడిస్తున్నదాంతో యేసుక్రీస్తు ద్వారా దేవుని మహిమ పరుస్తున్న అనేకులు 'లోకంలో' చిన్నవారైనా ఎంతో ఘనంగా జీవిస్తూ తమ మహిమను దేవుని కృపతో విస్తరించుకుంటున్నారు. తామున్న చోటునుండి అలా... అలా... తమ వెలుగును దేవుని వలన ప్రకాశింపజేసుకొంటున్నారు. అట్టి విధంగా మనంఉంటే మన వెలుగు ఎంతదూరం వరకూ విస్తరిస్తుందో మనకే తెలియదు. అది కేవలం దేవుని ఉచిత కృప. అట్టి ప్రకాశాన్ని మా యెడలను విస్తరింపజేస్తున 'దేవునికి స్తోత్రం'.

ఇప్పటి వరకు దేవుడు మనకిచ్చిన దానికి 'తగిన' విధంగా ఆయన్ను మహిమపరుస్తున్నామా? లేదాయన్నది సరిచూసుకోవాలి. అలా ఇచ్చిన దానికి 'తగిన' విధంగా దేవుని సువార్తాపరిచర్యలను జరిగించని ప్రతివారూ దేవుని సొమ్ము దొంగిలించినవారై సాక్ష్యం పోగొట్టుకున్నవారే సుమా! దేవుడిచ్చిన సొమ్మను దైవానుకూలంగా అనగా దైవ చిత్తానుసారంగా వాడుతూ దేవుని యేసు ద్వారా మహిమపర్చండి.సేవలో యూదా ఇస్కరియోతులుగా మిగిలి 'పోకండి'! నరకం ఇక్కడ భయం. నిత్య నరకం అక్కడ ఖాయం. ఇక్కడ మారేందుకైనా అవకాశముందని గుర్తించి మారు మనస్సుపొందండి. అలా మీరు మారకుంటే మీచే ప్రకటించబడుతున్న పరలోక నరకాల్లో నరకం ఖాయం! నకరంలో మారేందుకు అవకాశమే లేదు. అందువల్ల ఇక్కడ జీవించి ఉండగానే చేయాల్సినవన్నీ చేసి ముగించండి. లేకుంటే....

నీవు పోవు పాతాళమునందు పనియైనను ఉపాయమైనను తెలివియైనను జ్ఞానమైనను లేదు.

ఈ జీవిత కాలంలోనే లేఖనాలను గౌరవించి ఆచరించాలి. అనేకులకు సాక్ష్యంగా ఉంటూ వారికి మాదిరిగా కన్పడాలి. తద్వారా వారూ తమ బ్రతుకులను క్రీస్తు సేవలో తరింపజేసుకోవాలి. ఆలాగున జీవించువారే క్రైస్తవులు. ఎదుటి వారు క్రీస్తును అంగీకరించేందుకు లోకంలో తమ జీవన విధానాలు అడ్డుపడకుండేట్లు జాగ్రత్త వహించువారే క్రైస్తవులు. క్రీస్తును అంగీకరించు వారికి తమ బ్రతుకులు, బోధనల ద్వారా మార్గము సరాళపరచువారే క్రైస్తవులు. అవునంటారా? కాదంటారా? మీరు అవునంటారన్నదే నా నమ్మకం. మీ స్పందన ఉత్తరం ద్వారా తెలియజేయండి. పరిచర్యను ప్రోత్సహించండి. మీ ఉత్తరాలే మాకెంతో ఆదరణ - బ్రదర్ వైకెయార్.

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ కాఫీ మొక్క నాటిన నాటినుండి ఐదేళ్లకి కాపుకొస్తుంది.

❖ ఒకటి నుంచి వంద దాకా అంకెల్ని కూడితే 5050 అవుతుంది.

❖ స్విట్జర్లాండ్ జాతీయజెండా చతుర స్రాకారంలో ఉంటుంది.


❖ జిరాఫీలకు స్వరపేటికలు ఉండవు.

❖ అమెరికా అధ్యక్షుల్లో సగంమంది ఐరిష్ సంతతి వారే.

❖ దోమలు, తేనెటీగలు చేసే శబ్దం అవి రెక్కలను వేగంగా కదిలిస్తూ ఉండటం వల్ల వస్తుంది.


❖ సముద్రంలోని అతి పెద్ద అలలను స్ప్రింగ్‌టైడ్స్ అంటారు. అలాగే అతి చిన్నవాటిని నీప్‌టైడ్స్ అంటారు.

❖ బైబిల్‌లో పిల్లి తప్ప మిగతా పెంపుడు జంతువులన్నీ ఉన్నాయి.



❖ తల తిప్పకుండానే పక్కకు చూడగలిగేవి రెండే జంతువులు కుందేలు, చిలుక.

❖ నత్తలు మూడేళ్లపాటు నిద్రపోగలవు.




❖ ఇప్పుడు మనం చూస్తున్న ప్రపంచ పటాన్ని తయారు చేసింది బాబిలోనియన్స్. క్రీ.పూ 2300 సంవత్సరాల నాటికే వారు ఈ మ్యాప్‌ను తయారు చేసారు.

❖ ఎగుడుదిగుడు ముక్కుతో పుట్టేవారిలో నాయకత్వలక్షణాలు ఎక్కువగా ఉంటాయని పురాతన రోమన్లు భావించేవారు.

❖ పెన్సిల్ మెదట్లో గ్రాఫైట్ స్టిక్‌గా మాత్రమే ఉండేది. తరువాత దాన్ని తేలికైన చెక్కలో అమర్చడంతో ప్రస్తుత రూపాన్ని సంతరించుకుంది.

❖ ఒకే ఒక రైల్వేస్టేషన్ ఉన్న దేశం సింగపూర్.



❖ గాలిలో ఎగరలేని, నీటిలో ఈదగలిగే ఒకే ఒక్క పక్షి పెంగ్విన్.





❖ అగ్గిపుల్లని కనిపెట్టక ముందే లైటర్‌ని కనిపెట్టారు. అప్పట్లో దాన్ని 'వండర్ లైట్' అని పిలిచేవారు.



❖ నీలి తిమింగలం చేసే శబ్దం నీటిలో 530 మైళ్ల దూరం ప్రయాణిస్తుంది.

❖ మెదడు కణాల జీవితకాలం ఎంత ఎక్కువంటే... అవి మనిషి జీవితకాలమంతా బతికే ఉంటాయి.



❖ ఇరవై నాలుగు కేరట్ల బంగారంలో కూడా కొద్దిపాటి రాగి ఉంటుంది. శుద్ధమైన బంగారం మృదువుగా మైనంలా ఉంటుంది.

❖ జలగలకు శరీరంలో ప్రతి భాగానికి ఒకటి చొప్పున 32 మెదళ్లు ఉంటాయి. మళ్ళీ వీటన్నిటినీ అనుసంధానించే ప్రధాన మెదడు ఇంకొకటి ఉంటుంది.

# నాగరికతా? సౌవార్తీకరణా?



బ్రదర్ ఎం. ఎ. పాల్ పాస్టర్

అత్యంత అద్భుతమైన నామమైన నా ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.

అమితంగా పెరిగిపోవుచున్న జనాభాకు తగినట్లుగా సౌవార్తీకరణ చేయుటలో సంఘము వైఫల్యత చెందింది.

అధిక జనాభా కలిగిన దేశాలలో మన దేశం ఒకటి. మన దేశ ప్రజల అవసరతలను తీర్చుట అనేటటువంటి ఒక గొప్ప సవాలు మనముందున్నది. సాంకేతిక పరిజ్ఞానములోను, విద్యారంగములోను, వైద్యపరం గాను కూడా మన దేశం ఉన్నత శిఖరాలను చేరుకుంది. ఇతర దేశాల వారు కూడా మన దేశ ప్రజలను వారి దేశ అవసరతలకోసం ఆయా రంగాలలో ఉన్నవారిని వాడుకుంటున్నారు. అయితే ఆత్మీయ ఎదుగుదలలో చూస్తే ఇటువంటి ఉన్నతమైన స్థానాలలోనికి వెళ్ళలేకపోతున్నారు. ఇటువంటి ఉన్నత స్థానాలలో ఉండవలసిన వారు చాలా మంది నైతిక విలువలే లేని భయంకరమైన సమాజంలో దిగజారిపోయిన స్థితిలోనున్నారు. మానవుడు శారీరకంగా, సమాజపరంగా, మానసికంగా, ఆత్మీయంగా పతనమవడానికి లేదా దిగజారిపోవడానికి గల కారణం నైతిక విలువలను మరచి అన్యాయము నాశ్రయించి జీవించడమే. ఎక్కడ చూసిన పాపము ప్రతిచోట ఉనికిని కలిగియున్నది. పాపము మానవత్వంపైన ప్రభుత్వం చేస్తుంది. మనుష్యులు అనేక రంగాలలో అన్యాయస్తులు గాను, అక్రమము చేయువారిగాను మారిపోతున్నారు. మతముగాని, విద్యగాని భూమి మీద నివసిస్తున్న ఏ ఒక్క మనుష్యుని జీవితంపై మార్పు తెచ్చే విషయంలో ఎటువంటి ప్రభావాన్ని చూపడంలో విఫలమైపోయాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ఆత్మీయ జీవితంలో మనముండవలసిన స్థితిలో లేమని ప్రప్రథమంగా మనము గుర్తించ బద్ధులమైయున్నాము. మనుష్యులలో అనేకమంది వారి జీవితాలలో ప్రాముఖ్యతను దేనికివ్వాలో గుర్తించలేక అలక్ష్యం చేస్తున్నారు. ఈ కారణంగా సమాజంలోనే కాదు సంఘములో సహితం నిరాశ చెందిన వారు, ఓడిపోయినవారు, కృంగిపోయిన వారుగా ఉన్నారు.

విద్య మరియు మత సంబంధిత సంస్థలలో కూడా ప్రయోజనం లేని నాయకత్వము కారణంగా ఈనాడు మనదేశం అనేకమైన సమస్యలకు నిలయంగా మారింది. అనేక సమస్యలనెదుర్కొంటుంది. ఉన్నతమైన స్థానాలలో అనర్హమైన వ్యక్తులు ఉండటాన్ని గుర్తించిన యువతరం ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నైతికవిలువలనేవి పూర్తిగా దిగజారిపోయినట్లే. ప్రస్తుత దినాలలో వైఫల్యాలన్నిటికీ మించిన వైఫల్యత ఏమంటే దేవుని సంఘము మతాచారాలకు, మానవ ఆజ్ఞలకు ప్రాధాన్యత నివ్వడం.

'ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు' (మత్తయి 15:9)

నిష్ణాతులు, గొప్ప తలాంతులు గలవారు, విద్యావంతులు ఉన్నారు గాని, అందరూ దేవుని చేత అభిషేకించిన వారు కారు.

ఇటువంటి సంకట స్థితిలో నున్న దేశాన్ని దృష్టిలో నుంచుకొని నానాటికీ పెరిగిపోతున్న జనాభా యొక్క అవసరతలను తీర్చవలసిన బాధ్యత సంఘము మీదనే ఉన్నదను విషయాన్ని గుర్తించాలి. విసిగి వేసారి, అలసి సొలసి యున్న మనుష్యుడు తిరిగి ప్రశాంత జీవన విధానంలోనికి నడిపించబడుట అనే గొప్ప ఉజ్జీవం సంఘములో రావాలి. క్రైస్తవులు ఇటువంటి అనుభం లోనికి రావడం ఒక నూతన జీవిత విధానాన్ని సంతరించుకోవడం. ఈ సమృద్ధి యేసుక్రీస్తు నందు వాగ్దానము చేయబడినది. ఇలాంటి ఉజ్జీవము ఒక్క నూతన పరచబడటమేకాదు గాని పెరిగిపోతున్న భయంకరమైన పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. పాప ప్రక్షాళన చేసి నూతన జీవితాన్ని యిస్తుంది. అంతేకాక ఆరోపించుటకు అవకాశములేని మరియు అత్యంత అవశ్యమైన దేవుని వాక్యమునకు స్పందించేలా చేస్తుంది.

'ప్రత్యక్షత' అనేది దేవునితో గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగియుండుట ద్వారా కలుగుతుంది. మానవ పద్ధతులకు, మానవ సలహాలకు అతీతమైనది దేవుని సంఘమునకిచ్చిన ప్రత్యక్షత. ఆ దర్శనమును సంఘము కోల్పోయినదనునది మనందరికీ తెలిసినదే. ప్రత్యక్షత లేనిచో ప్రజలు నశిస్తారు. కాబట్టి 'నశించిపోవుచున్న కోట్లాదిమంది ప్రజలను రక్షణలోనికి నడిపంచాలి' అనేటటువంటి ఆది సంఘపు దర్శనమును ఈనాటి సంఘము తిరిగి పొందాలి. కనుక మన దేశము యొక్క తప్పనిసరి అవసరత **నాగరికత కాదు, సౌవార్తీకరణ**. సౌవార్తీకరణ సంఘము యొక్క ఊపిరి. ఇది యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానముల వలన సంఘమునకు ఇవ్వబడింది. ప్రపంచ శాంతి, సంతోష, సమాధానాలు యేసుక్రీస్తు ద్వారానే తప్ప మరెవరి ద్వారా రానేరావు. ఈ శుభవార్త వలననే మానవులు పాపము, రోగము, దుష్టశక్తుల ప్రభావం నుండి విముక్తులవుతారు. కులము, జాతి, తెగ, మతము మరియు సంస్కృతి అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయగలిగే శక్తి ఈ శుభవార్తకు ఉన్నది. సంఘములో ఉన్న జనులను దూసుకొని పోయే అనుభవములోనికి ఉజ్జీవమే తీసుకెళుతుంది.

సౌవార్తీకరణ ద్వారా మన తరములోనే ఒక గొప్ప మార్పును చూడగలం. 'సౌవార్తీకరణ' అనేది ఒక కార్యక్రమం కాదు. ఇది పరిశుద్ధాత్ముని కార్యము. ఇది మహిమా యుక్తమైన అద్భుతమైనటువంటి పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య.

నశించిపోవుచున్న ఈ కోట్లాది మంది ప్రజలను సువార్త ద్వారా స్పందింపచేయుటకు ఇప్పుడున్నటువంటి ఏ మానవ పద్ధతిని గాని, నీవు కాక వేరొక మంచి పురుషుని కొరకు గాని లేక స్త్రీ కొరకు గాని ఎదురు చూచుటలేదెందుకనగా ఆ దేవుడు మానవ పద్ధతులను, మంచి వారని పిలువబడే వ్యక్తులను కాదు అభిషేకించేది. అసంపూర్తిగా ఉండిపోయిన ఈ పనని దేవుని కొరకు సమర్పించుకొని, దేవునికి లోబడి, ఆయన పై ఆధారపడి, నమ్మకంగా పనిచేసే వారి కొరకు ఎదురు చూస్తున్నాడు.

మహిమాయుక్తమైన ఈ పరిచర్యలో నీవెంతవరకూ పాలుపంపులు పొందుతున్నావు? ఈ సత్యవాక్యము నందు వేరుపారి స్థిరపరచబడవలెనని నా ఆశ మరియు ప్రార్థనయైయున్నది.

*దేవుడు నిన్ను దీవించును గాక!*

---



**బైబిలుపై అనేకులకున్నసందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!**

**❑ ఆస్తులు పోగేసుకున్న వారు ఆధ్యాత్మిక నాయకులా? ❑ విలాసవంతమైన భవన సముదాయాలున్న వారు దైవాంశ సంభూతులా? ❑ చుట్టూ భజన పరులను ఏర్పరచుకున్న వారు దేవుని గూర్చి ఏం చెబుతారు? ఎలా చెబుతారు? ❑ భక్తి ముసుగులో వేలాది కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుంటే 'దేవుడు' చూస్తూ ఎలా ఊరకుంటున్నారు?**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# శరీరధారి దేవుడా..!?

దేవుని పేరట మోసాలు చేయువారు సమాజానికి కీడుగా ఉండలేరు. కొంతలో కొంతైనా సమాజ శ్రేయస్సుకు పాటు పడతారు.

అది వారియెడల దేవుని క్షమకు కారణమౌతుందన్నది పండితులైన భక్తుల భావన.. వివరణ. దుర్మార్గాలు చేస్తూ సమాజానికి పీడగా మారిన వారికి కలిగే శిక్షకు వారు పాత్రులేగాబట్టి ప్రజలు వారికి జరిగిన దాన్ని గురించి అంతగా పట్టించుకోరు. అదే ఆధ్యాత్మిక నాయకులైన వారు దేవుని పేరట చేయు మోసాలకు తగిన శిక్ష అనుభవించునప్పుడు ప్రజల్లో వారిపట్ల ఏహ్య భావం నెలకొంటుంది.

అప్పటి వరకు వారినెంతగానో గౌరవిస్తూ, పూజిస్తున్న వారే వారి అన్యాయ అక్రమాలు వెలుగు చూచినప్పుడు బాధపడతారు. దేవుని పేరట ఇంత మోసమా? అంటు చర్చలు జరుపుకుంటారు. వారే ఇలా అయితే ఇక వారిని నమ్మిన వారి పరిస్థితి లోకంలో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు. మీరు పూజించిన నాయకుడు అంత మోసగాడా? ఆయనకు అన్ని జబ్బులుంటే ఇక మీకేం ఆరోగ్యాన్నిస్తాడు? తదితర ప్రశ్నలతో చుట్టూ ఉన్నవారు ప్రశ్నించుట వల్ల ఆయా ఆధ్యాత్మిక నాయకులను గుడ్డిగా వెంబడించేవారు సమాధానం చెప్పలేకపోవుటా చూస్తున్నాం. సతమతమగుటా చూస్తున్నాం. ఒక్కోసారి ఆయా నాయకుల భక్తులు సిగ్గుతో తలదించుకొనుటా చూస్తున్నాం.

ఆధ్యాత్మిక నాయకులన్న వారు ఎలా ఉండాలన్న దానికి ఒక్కోక్కరు ఒక్కోలా భాష్యం చెబుతారు. ఎవరేం చెప్పినా దేవుని పేరట లోకంలో సేవలు చేస్తున్నవారైనా, పూజింపబడుతున్న వారైనా పొరుగువారిని ప్రేమించాలి. తరతమ బేధాలుండరాదు. ధనాపేక్ష కూడదు. తమకు భక్తుల ద్వారా వచ్చిన ధనకనకవస్తు వాహనాదులేవైనా వాటిని అక్కరగల ఇతరులకు ఇవ్వాలి. తద్వారా అందరిలోనూ అభివృద్ధిని చూడాలి. ఒకరియెడల ఒకరికి సోదరభావం పెంపొందింపజేయాలి. తమకోసం విలాసవంత భవనాలు కట్టించుకొన్న ఆధ్యాత్మిక నాయకులు అవివేకులేనన్నది విమర్శకుల వాదన. వారికా సొమ్ము భక్తులిచ్చింది. అది వారికి భవన సముదాయాలుగా మార్పు చెందితే ఎవరికి లాభం? సాటి వారికి సహాయపడని భక్తి భక్తేనా? తాము నిర్మించుకున్న మహాసౌధాలు కొన్నాళ్లు ఉంటాయేమో గాని తామె న్నాళ్లుంటారో వారికి తెలుసా? ఎవరి కాలమెప్పుడొస్తుందో ఎవరికీ ఎరుకలేదు. అందరికి తెలిసిన ఈ మాట ఆధ్యాత్మిక నాయకులన్న వారికి తెలియదంటామా? తెలుసుకదా. వారి బోధలు అవేకదా. వారు చనిపోయిన తర్వాత ఆ మహాసౌధాల్లో ఎవరుంటారు? అవి మాత్రం శాశ్వతంగా ఉంటాయా? ఉండవు! ఆ మాత్రం దానికి భక్తుల సొమ్ముతో మహాసౌధాల నిర్మాణాలెందుకు? తమ తమ ఆధిక్యత, దర్పాన్ని వెలిబుచ్చుటకా? ఆధ్యాత్మిక నాయకులకు అవి ఉండరాదన్నది విమర్శకుల వాదనే. వారు తమ బ్రతుకుల్లో దేవుని చూపాలి. **దేవుడు లోకాన్ని పూర్తిగా మనకిచ్చారు. ఏదీ కోరలేదు. మనమే ఆయన ఇల్లు. "మానవ దేహాలే దైవాలయాలు". ఇది బైబిలు చెప్పిన నిజం.**

శకపురుషునిగా లోకస్థులచే గుర్తించబడి, గౌరవించబడుతూ మాబోటి అనేకులచే పూజింపబడుతున్న యేసుక్రీస్తు జీవితమే ఆధ్యాత్మిక నాయకులకు మాదిరి కావాలన్నది క్రైస్తవ పండితుల భావన. ఆయన తన కొరకు ఏమీ కోరలేదు. తలవాల్చుకొనుటకు చోటులేదని సాక్ష్యమిచ్చుకున్న ఆధ్యాత్మిక నాయకుడాయన. సేవకు భక్తులచే ఇవ్వబడుతున్న ధనం కూడా తన యొద్ద ఉంచుకోలేదు. తన శిష్యుల్లో ఒకడు ఆ విషయాలు చూచుకొనేవాడు. ధన ప్రేరేపితుడైన ఆ శిష్యుడు ఆ ధనాన్ని దొంగిలించి చెడి'పోయాడు'. యేసును శత్రువులకు అప్పగించాడు. చివరకు ఉరి పెట్టుకొని చచ్చాడు. అవును, దేవుని పేరట సేవ చేయువారు ధనానికి దూరంగా ఉండాలి. ధనాన్ని సేవకు వాడక సొంతానికి వాడుకొన్న వారందరూ తదుపరి కాలంలో తమ కీర్తిని పోగొట్టుకొని, సేవలో చెడ్డపేరు తెచ్చుకొనుట ఖాయం. చివరాఖరుకు రకరకాల కష్టనష్ట రోగాలు భరించుటా తప్పదు. **ఇది దేవుని చట్టం. దానికెవరూ అతీతులు కారు.** ఒకనాడు ప్రజలచే పూజించబడి.. తర్వాతి దినాల్లో చెడ్డపేరు తెచ్చుకొంటే ఏం లాభం? వారికేం ప్రయోజనం? చివరి దినాల్లో రోగాలు రొష్టులతో బాధపడి మరణిస్తే సమాజానికి ఇచ్చే సందేశమేంటి? ఆధ్యాత్మికులైనా, నాయకులైనా ఈ విషయం ఆలోచించాలి. బ్రతికున్నప్పటి వలే తమ మరణాంతరం కూడా ప్రజలకు తమయెడల అట్టి భావనే ఉండేట్లు చూచుకోవాలి. ప్రతి ఆధ్యాత్మిక నాయకుడు ఈ విషయాన్ని తమ బ్రతుకుల్లో చూపాలి. అలా చూపగలిగితే వారిని పూజించే నాయకులు, భక్తులు, ప్రజలు కూడా ఆ మాదిరినే అనుసరిస్తారు. ఎవరి జీవితమైనా ఇతరులకు మాదిరిగా ఉండేట్లు చూచుకోవాలి. అట్టి వారే తమ శరీరాలను దేవునికి ఆలయంగా మలచుకోగలరు. దైవత్వాన్ని తమ బ్రతుకుల్లో చూపగలరు. అది చాలు! సమాజశ్రేయస్సుకు.

దేవుడనని చెప్పుకోవాల్సిన అవసరం లేదు. దేవుడనని భ్రమింపజేయాల్సిన అవసరం అంతకంటే లేదు. అమాయక భక్తులచే లేనిపోని ప్రచారాలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఆధ్యాత్మిక నాయకులకు తగదు. ఏ శరీరధారి తమ ప్రచారాల వల్ల దేవుడు కాలేడు. అందువల్లే ప్రభువైన యేసుక్రీస్తు తాను జీవించిన కాలంలో ఎక్కడా ఎవరితోనూ దేవుడనని చెప్పుకోలేదని బైబిల్లో చదువగలం. తాను చేసే అద్భుతాలను గూర్చి అవి జరిగిన వారితో మీరెక్కడా వాటిని గూర్చి చెప్పకండన్న ఆంక్ష విధించారు. ఆధ్యాత్మిక నాయకులకు ఇంతకన్నా మాదిరి చూపిన వ్యక్తి ఈ లోకంలో వేరొకరు లేరనుట అతిశయోక్తి కాదు.

---

**లోకోక్తులు**

❖ మనిషి చనిపోయిన తరువాత నిలిచేదే నిజమైన కీర్తి. చితిమంటలు ఆరిన తరువాత కీర్తి జ్యోతులు వెలుగుతాయి. - విలియం హాజిలిట్

❖ కోపం తెలివితక్కువ తనంతో ప్రారంభమై, పశ్చాత్తాపంతో అంతమౌతుంది.

❖ నీకు విజయం చేకూరాలంటే మూడు సూత్రాలున్నాయి. మొదటిది అందరి కంటే ఎక్కువ తెలుసుకోవాలి. రెండోది అందరికంటే ఎక్కువ శ్రమించాలి. మూడోది అందరికంటే తక్కువ ఆశించాలి. - విలియం షేక్స్పియర్

# బైబిలు చదివి గ్రహించుటకు సులువైన మార్గం...!

- బ్రదర్ వై.కనకరాజు

ప్రభువునందు ప్రియులకు! నేడు సంఘాలలో అనేకులు బైబిలు ప్రాశస్త్యాన్ని గ్రహించినవారుగా కనబడుతున్నారు. మునుపటి రోజుల కంటే నేటి దినాల్లో యువత నుండి ముదుసలి వరకు బైబిలును అవగాహన చేసుకొనుటకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆ ఒరవడిలో వారికి అనేక సందేహాలు కలుగుట సహజం. మేము అనేక ప్రాంతాలలో చేసిన సర్వేల వల్ల ఈ విషయం గ్రహించాం. అయితే ఎవరిని అడగాలి. జవాబెలా పొందాలి అన్నది తెలియక మిన్నకుండిపోతున్నవారును అక్కడక్కడ కనబడ్తుంటారు. కొందరికైతే ప్రశ్నించి పరిపూర్ణంగా తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్నా అడుగుట నామోషిగా భావిస్తుండొచ్చు. ఒకవేళ అడిగినా తగిన సమాధానం ఇచ్చువారెవరు? ఇవన్నీ ఆలోచించి 'క్రైస్తవనాడు' ఈ శీర్షికను ప్రవేశపెట్టింది. ఆసక్తిగల వారందరు మీకున్న ప్రతి సందేహం వ్రాసి తగు వివరణ పొందండి. **బైబిలును మనం ఎంత ఎరుగుటకు ఇష్టపడితే లోకంలో అంత ఉన్నతులముగా తీర్చిదిద్దబడుతామన్నది గ్రహించాలి.** వాక్యమే దేవుడని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. వాక్యమైన దేవుని ఎరుగుటకు మీ ప్రశ్నలు సంధించండి. మీతో పాటు మేమును దేవుని మరెక్కువ ఎరుగుటకు సంపూర్ణంగా బైబిలును పరిశోధిస్తాం ! ఎందరో పండితులను కలిసి మీ సందేహాలను తీర్చుటకు మా వంతు ప్రయత్నం చేసస్తూ సహకారమందిస్తాం . ఇదొక గొప్ప అవకాశంగా భావించండి. రండి ! మనందరం ఏకమై బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మా పరిచర్యలో అనేక ప్రాంతాల్లో పర్యటించునపుడు ఎందరో ఆసక్తి కలిగి అడిగిన సందేహాలు ఎన్నో వాటికి తగు సమాధానాలు మీరు చదివే ముందు బైబిలుపై అవగాహన కోసం సులువుగా గ్రహించుటకు కొంత వివరణ మీ కోసం... బైబిలుపై సందేహాలు ఎందుకొస్తాయి.? ఎందుకంటే దేవుని దివ్య జ్ఞాన గ్రంథమైన బైబిలు, లోకులు సామాన్యంగా వ్రాసిన నవలల్లా, గ్రంథాల్లా, కావ్యాల్లా, పద్యాల్లా ఉండదు. లోకజ్ఞానంతో వ్రాసినవేవైనా మొదలు నుండి చివరి వరకూ ఒక క్రమ పద్ధతిలా మొదలై ముగుస్తుంటాయి. అందువల్ల ఆయా గ్రంథాలు సులువుగా అర్ధమవుతాయి. బైబిలుదొక ప్రత్యేకశైలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని బైబిలునందు ఎక్కడా ఒకే చోట చెప్పలేదు. ఒక క్రమంలో మొదలుపెట్టి ముగించలేదు. అలా ముగిస్తే బైబిలు సులువుగా అందరికి అర్ధమయ్యేది. బైబిలు అలా కాకుండుట వల్లే లోకంలో బైబిలుపై జరిగనన్ని తర్జనభర్జనలు మరే గ్రంథంపై జరగలేదని పండితులు చెప్తుంటారు. ప్రతి గ్రంథానికి లేక పుస్తకానికి ముందుమాట ఉండి గ్రంథ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ సులువుగా ఎలా అర్ధం చేసుకోవాలో నేర్పుతుంది. రచయిత ఉద్దేశ్యాన్ని ముందుమాటలో గ్రహించుట వల్ల ఆయా గ్రంథాలు చదువరులందరికి సులభంగా అర్ధమవుతుంటాయి. బైబిలును ఎలా చదవాలి? ఎలా గ్రహించాలి? తెలుసుకుందాం! బైబిలు దేవుని జ్ఞానమని క్రైస్తవులమైన మనం సంపూర్ణంగా విశ్వసిస్తాం. కాబట్టి బైబిలును ఎలా చదివి గ్రహించాలో దేవుడే చెప్పాలి. దేవుడు తన ఉద్దేశ్యాన్ని, మనుష్యుల యెడల తనకున్న ప్రేమ, ఆలోచనలు తెలియజేయుటకు బైబిలిచ్చాడని మనం నమ్ముతున్నాం. అందువల్ల దేవుడు తన మనస్సును బైబిలు ద్వారా మనం ఎలా చదివి గ్రహించాలో తెలిపారు.

★ **కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును.**

పై వాక్యాన్ని బైబిలుకు దేవుని ముందుమాటగా మనం భావించవచ్చు ! పై లేఖనాన్ని బట్టి దేవుడు తన ఉద్దేశ్యం అది దేనికి సంబంధించినదైనా ఒకే చోట చెప్పలేదని గ్రహించాలి. కొంత ఒక చోట మరికొంత ఇంకొకచోట వ్రాయించాడని గ్రహించాలి. విశ్వాసం గూర్చియైనా, ఉపవాసం గూర్చియైనా రక్షణ గూర్చియైనా వ్రాయించిన వాక్యము ఒకచోట ఉండ దు. అనేక చోట్ల బైబిలునందు ఉంటాయి. అవన్నియు ఏరి కూర్చి ఒక క్రమంలో పెట్టి చదివి గ్రహించినవారికే బైబిల్లో గల దేవుని మనస్సు అర్ధమవుతుంది. అంతేగాని ఏదో ఒక లైను లేక వచనం పట్టుకుని అదే నిజమనుకొని బోధించు వారెవరైనా ఎదుటివారు సంధించు ప్రశ్నలకు తడబడుట ఖాయం. తగు వివరణ ఇవ్వలేరు.

ఉదాహరణగా ఒక సందేహాన్ని చూద్దాం.

<u>మానవులు ఏమి చేస్తే రక్షింపబడతారు ? దీనికి బైబిలు ఏమి చెప్తుంది.? :</u>

పై సందేహానికి బైబిలు సమాధానం ఏమిటో , ఎన్ని చోట్లుందో చదివి ఒక క్రమంలో పేర్చి అర్ధం చేసుకుందాం.

★ **భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి. (1)**

★ **అంతము వరకు సహించనవాడెవడో వాడే రక్షింపబడును.(2)**

★ **నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును(3)**

★ **నీవును, నీ యింటివారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పునని....(4)**

★ **ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని చెప్పి ...(5)**

★ **యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని , దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు(6)**

★ **ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును.(7)**

★ **కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. (8**

ప్రియులారా ! పై లేఖనాలు ఆసాంతం చదివారని తలస్తాను. మనం రక్షింపబడుటను గూర్చిన లేఖనాలు యెషయా గ్రంథం నుండి ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక వరకూ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట దేవుడు వ్రాయించినట్లు స్పష్టంగా గ్రహించవచ్చు. పై లేఖనాలు ఒక వరుసక్రమంలో లేవని చూస్తే తెలుస్తుంది. మన రక్షణను గూర్చి దేవుని మనస్సు ఏం చెబుతుందో పై లేఖనాలను బట్టి తెలుసుకోవాలి. అదెలాగో లేఖనాలను వరసక్రమంలో పేర్చి గ్రహించుకుందాం. మొదటగా మనుష్యులు రక్షింపబడాలంటే వానికంటే ఉన్నతుడైన వానికోసం వెదకాలి. వాని చెంతకు చేరాలి. దేవుడే ఉన్నతుడని ఆస్తికుల అభిప్రాయం. అందును బట్టి ముందుగా దేవుడున్నాడని ఆయనే మనల్ని రక్షింపసమర్ధుడని ఆయనవైపు చూడమని మొదటివాక్యం చెబుతుంది.

మనం రక్షింపబడాలంటే ముందుగా మనపై దేవుని కృప ఉండాలి. ఆ కృపను దేవుడే మన యెడల ఉచితంగా అనుగ్రహిస్తున్నాడని మరొక లేఖనం సాక్ష్యమిస్తుంది. అందువల్ల కృషిచేతనే రక్షింపబడ్డామన్న లేఖనం రెండవదానిగా చదాలి. మనము మన ఇంటివారును రక్షింపబడాలంటే మాటలు వినాలనిచెప్పే లేఖనం మూడవదానిగా చదవాలి. ఏ మాటలు వినాలని సందేహమొస్తే బైబిలే ఇంకొకచోట ఇలా సమాధానం ఇస్తుంది.

★ **వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

కాబట్టి ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అపుడు నీవును నీయింటి వారును రక్షింపబడుదురనే లేఖనం నాలుగవ దానిగా చదవాలి. విశ్వాసముంచిన వారు యేసుని ప్రభువని నోటితో ఒప్పుకొని దేవుడు ఆయనను అదిసంభూతునిగా మృతులలో నుండి లేపెనని హృదయాలలో విశ్వసించమన్న లేఖనాన్ని ఐదవదానిగా చదవాలి. ఒప్పుకున్నవారు నమ్మినట్లే కాబట్టి బాప్తిస్మం పొంది రక్షింపబడాలని లేఖనం చెప్తుంది. దీన్ని ఆరవదానిగా చదవాలి. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధన చేయాలనే లేఖనాన్ని ఏడవదానిగా చదవాలి. అలా ప్రార్ధన చేయువారు అంతమువరకు ప్రభువు కొరకు ఎటువంటి పరిస్థితులనైనా సహించాలి. అపుడే రక్షింపబడతామని చెప్పే లేఖనం చివరగా చదవాలి. అప్పుడే రక్షింపబడుటకు సంబంధించిన వివరణలో గల దేవుని మనస్సు కొంత మనం అర్ధం చేసుకొన్నట్లు .

**రక్షణను గూర్చి వరుసక్రమంలో పేర్చి చదివి గ్రహించుకుందాం.**

1. దేవుని వైపు చూడాలి. 2. రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే 3. యేసుక్రీస్తుని గూర్చి వినాలి. 4. .యేసునందు విశ్వాసముంచాలి. 5. యేసుని ప్రభువని నోటితో ఒప్పుకోవాలి. 6. బాప్తిస్మం పొందాలి. 7. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్ధనచేయాలి. 8. అంతము వరకు సహించాలి.అపుడే రక్షింప బడతాము.

ప్రియులారా ! రక్షణను గురించి దేవుడు తన జ్ఞానాన్ని లేఖన రూపంలో ముందు వెనుకా కొంతకొంతగా వ్రాయించినట్లు గ్రహించారని నమ్ముతున్నాం. దేవుడు ఒక రక్షణ గురించి మాత్రమే కాదు. అన్నింటిని గురించి అలాగుననే తన గ్రంథంలో వ్రాయించారు. అవి ఏరి కూర్చుకొని ఒక వరుస క్రమంలో పెట్టుకొని చదివి గ్రహించువారే దేవుని ఉద్దేశ్యాలను ఎరిగినవారుగా ఘనపరచ బడతారు. దేవుడు మనకొరకు చేసిన ఉపదేశములను గురించి బైబిలునందు వ్రాయించిన లేఖనం ఒకసారి చదవండి.

★ **యెహోవా తన నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశక్రమమొకటి ఘనపరిచి గొప్ప చేసెను.**

పై లేఖనం చదివారుగా. ఆయన నీతిని బట్టి మాత్రమే ఆయన సంతోషిస్తారు. కనుక తన ఉపదేశములకు ఒక క్రమం ఆయనే ఏర్పరచు కొన్నారని గ్రహించాలి. ఆయన గ్రంథాన్ని ఆయనకిష్టమైనట్లు గానే మనం చదివి గ్రహించాలి. మన ఇష్ట ప్రకారం చదువుటకు, బోధించుటకు అది మన జ్ఞానం కాదు. దేవుని జ్ఞానం జాగ్రత్త సుమా !

ఆయన కిష్టులమై ఘనపరచబడదాం. బైబిలును మరింత అవగాహన చేసుకుందాం. బైబిలులో గల దైవ ఉద్దేశ్యాలను గ్రహించుటకు బైబిలునందే వెతుకుతూ తెలుసుకోవాలి. 'ప్రతిదానికి సంపూర్ణ వివరణ బైబిలునందు గలదు'. వెతుకుడి దొరకును అన్న ప్రభువు మాటను బట్టి వెతుకుదాం ! దొరుకుతుంది. మనల్ని గొప్ప చేస్తుంది. ఘన పరుస్తుంది. నిత్యజీవానికి వారసుల్ని చేస్తుంది. మరెందుకాలస్యం రండి ! మీకున్న సందేహాలను తీర్చుకొండి. అనేకులకు మేలుకరంగా ఉండునట్లు మీ సందేహాలను వ్రాయండి.

## మీ ఇంట్లో... లవంగం ఉందా!

❖ పంటినొప్పి తీవ్రంగా బాధిస్తుంటే వెంటనే ఒక లవంగం మొగ్గ నమిలితే ఆ బాధ నుంచి ఉపశమనం పొందవచ్చు. అంతే కాకుండా పంటి నొప్పి బాధిస్తున్న చోట లవంగ నూనెను రెండు చుక్కలు వేసినా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

❖ గొంతు వాపు వచ్చినపుడు లవంగ నూనెలో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.

❖ నోటి నుంచి దుర్వాసన వస్తుంటే రెండు లవంగ మొగ్గలు నమిలితే దుర్వాసన దూరమవుతుంది.

❖ దగ్గు బాధిస్తుంటే ఒక టీ స్పూను పటిక బెల్లంలో రెండు లవంగ మొగ్గలు కలిపి మెత్తగా పొడిచేసి తీసుకుంటే త్వరగా ఉపశమనం లభిస్తుంది.

❖ జలుబు, తలనొప్పితో బాధపడుతుంటే లవంగం పేస్టును నుదుటిపై రాసుకుంటే జలుబు, తలనొప్పి మాయమవుతాయి.

❖ కీళ్ల నొప్పులు, నడుం నొప్పులు ఉన్నప్పుడు లవంగ నూనెను మర్ధన చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది.

★ **ఆలకించుడి నా సేవకుడు వివేకముగా ప్రవర్తించును అతడు హెచ్చింపబడి ప్రసిద్ధుడై మహా ఘనుడుగా ఎంచబడును (యెషయా 52:13)**

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20*